# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 13-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 44 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## నెల్లూరు జిల్లాలో అమోనియా గ్యాస్ లీక్

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.

## ఈ నెల 14 నుంచి భూభారతి అమలు

ఈ నెల 14వ తేదీ నుంచి భూభారతిని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో భూభారతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా భూభారతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రజల సలహాలు, సూచనలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతిని రూపొందించినట్లు చెప్పారు. ఈ పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఈ బాధ్యతలను కలెక్టర్లకు అప్పగించనున్నట్లు తెలిపారు.



# ఆహారోత్పత్తుల రంగంలో రూ.16 వేల కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్,ఏప్రిల్12: బ్లిట్జ్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం హైటెక్స్ ఎగ్జిబిషన్ సహకారంతో తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రధాన భాగస్వామిగా ఫుడ్ ఎఫెయిర్ 2వ ఎడిషన్ నిర్వహించను న్నారు. హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జూన్ 12 నుంచి 14,వరకు 3రోజుల పాటు జరగనున్న ఈ అతిపెద్ద, ఫుడ్ ఎఫెయిర్ (ట్రేడ్ ఫెయిర్) పోస్టర్‌ను రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శనివారం బ్లిట్జ్ ఎగ్జిబిషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ పునాటి, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డైరెక్టర్ అఖిల్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ డాక్టర్ జి. మల్సూర్, హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ సీఓఓ శ్రీకాంత్, మిల్లెట్ బ్యాంక్ సీఈఓవిశాల రెడ్డి తదితరులతో కలసి హైటెక్స్ హాల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఆహార, వ్యవసాయ ప్రాసెసింగ్ రంగం వృద్ధి పథంలో వేగంగా అడుగులు వేస్తోందని, ఈ ఆహారోత్పత్తుల రంగంలో రూ.15,919 కోట్ల పెట్టుబడులు ప్రస్తుతం వివిధ దశల్లో అమలులో ఉన్నాయన్నారు. అలాగే 7,150 ఎకరాల విస్తీర్ణంలో 14ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లను తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ, పారిశ్రామికవేత్తలకు అత్యుత్తమ సాంకేతికత, ప్రపంచ శిక్షణ, పరిజ్ఞానం, విస్తృత మార్కెట్‌ను పొందడంలో సహాయ సహకారాలు అందించడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ క్లూజివిటీ మేళవింపుతో అభివృద్ధికి ఊతమిచ్చే వాతావరణాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆహారం, వ్యవసాయ, ప్రాసెసింగ్ రంగంలో తెలంగాణను జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడానికి తమ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని ఉద్ఘాటించారు.



# అన్యాయాన్ని ప్రశ్నిస్తే నోటీసులు ఇస్తారా...

- కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్న హరీశ్ రావు
- నియంతృత్వ పాలన సాగిస్తున్నారని ఆరోపణ
- రాకేశ్ రెడ్డికి నోటీసులు ఇవ్వడంపై తీవ్రంగా స్పందించిన హరీశ్ రావు

తమ పార్టీ నేత రాకేశ్ రెడ్డికి టీజీపీఎస్సీ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నిస్తే నోటీసులు ఇస్తారా అని నిలదీశారు. రాకేశ్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాకేశ్ రెడ్డి గ్రూప్-1 అభ్యర్థుల తరఫున ప్రశ్నించారని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వం అని చెప్పుకుంటూనే నియంతృత్వ పాలన సాగించడమేమిటని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే క్రిమినల్ కేసులు అంటూ బెదిరించడమేమిటని అన్నారు. ఆరోపణలు వస్తే, వాస్తవాలు బయటపెట్టాల్సింది పోయి నిరంకుశంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. అధికార పార్టీ బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కేసులను తాము న్యాయపరంగా ఎదుర్కొంటామని అన్నారు.



# ఎన్నికల్లో అసలు పోరాటం డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుంది

- తమిళనాడులో మారుతున్న రాజకీయ సమీకరణాలు
- మళ్లీ చేతులు కలిపిన పాత మిత్రులు అన్నాడీఎంకే, బీజేపీ
- ఈ పొత్తులో ఆశ్చర్యమేమీ లేదన్న విజయ్
- వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యలు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని అన్నాడీఎంకే, బీజేపీ నిర్ణయించుకోవడంపై టీవీకే పార్టీ అధినేత, హీరో విజయ్ స్పందించారు. అన్నాడీఎంకే-బీజేపీ పొత్తు ఆశ్చర్యం కలిగించలేదని, వాళ్లు పాత భాగస్వాములేనని, కాకపోతే మళ్లీ కలిశారని వ్యాఖ్యానించారు. వేరే మార్గం లేక, విధిలేని పరిస్థితుల్లో పొత్తు కుదుర్చుకున్నారని పేర్కొన్నారు. వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని విజయ్ తెలిపారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే-బీజేపీ పొత్తు ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చని... అసలైన పోరు డీఎంకే, టీవీకే మధ్యనే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక, డీఎంకే, బీజేపీ వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒక్కటేనని, కానీ ప్రజల కంటితుడుపు కోసం శత్రువులుగా నటిస్తుంటాయని విజయ్ విమర్శించారు. అవినీతిపై పోరాడుతున్నామని చెప్పే కేంద్ర ప్రభుత్వం ఎందుకు తమిళనాడు సర్కారుపై చర్యలు తీసుకోవడంలేదని సూటిగా



# అసెంబ్లీ ఎన్నికల కోసం అన్నాడీఎంకే-బీజేపీ పొత్తు

- భయపడ్డారు... బీజేపీ-అన్నాడీఎంకే పొత్తుపై సీఎం స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు
- తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం
- అధికారం కోసం ఏర్పడిన కూటమి అంటూ స్టాలిన్ విమర్శలు
- భయంతో ఏర్పడిన అవినీతి కూటమి అంటూ వ్యాఖ్యలు



తమిళనాడు రాజకీయాల్లో కాకరేపుతున్న అన్నాడీఎంకే-బీజేపీ పొత్తుపై ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ స్పందించారు. అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు పెట్టుకుంటున్నాయని అమిత్ షా నిన్న ప్రకటించడం తెలిసిందే. దీనిపై సీఎం స్టాలిన్ మాట్లాడుతూ, ఈ కూటమి అధికారం కోసం ఏర్పడిందని ఆయన విమర్శించారుస్టాలిన్ ఈ పొత్తును 'భయంతో ఏర్పడిన అవినీతి కూటమి'గా అభివర్ణించారు. కేంద్ర దాడుల నుంచి తప్పించుకోవడానికి అన్నాడీఎంకే రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిందని ఆరోపించారు. "కేవలం రెండు దాడులకు భయపడి పార్టీని తాకట్టు పెట్టిన వారు ఇప్పుడు మొత్తం తమిళనాడును తాకట్టు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు" అని స్టాలిన్ అన్నారు. ఈ కూటమి విఫలం కావడం ఖాయమని స్టాలిన్ జోస్యం చెప్పారు. అన్నాడీఎంకే బెదిరింపులకు లొంగిపోయిందని, తమిళ ప్రజల అభివృద్ధిని అడ్డుకోవడానికి బీజేపీ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. "అన్నాడీఎంకే ఒక పాత బానిసలా లొంగిపోయింది. బెదిరింపులతో ఈ కుట్రలను అమలు చేయడానికి ఒత్తిడి తెస్తున్నారు" అని స్టాలిన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. స్టాలిన్ ఈ పొత్తు సైద్ధాంతిక పునాదిని ప్రశ్నించారు. అమిత్ షా నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడిన తీరు ఆయన నిర్వహించే రాజ్యాంగ పదవికి తగినది కాదని విమర్శించారు. నీట్, మూడు భాషల విధానం, హిందీ రుద్దడం, వక్ఫ్ చట్టం వంటి రాష్ట్ర సమస్యలపై కూటమి వైఖరిని ఆయన వివరించలేదని స్టాలిన్ పేర్కొన్నారు. బీజేపీ విధానాలను అన్నాడీఎంకే ఇప్పుడు సమర్థిస్తుందా?" అని ప్రశ్నించారు. అమిత్ షా అన్నాడీఎంకే నాయకులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని అన్నారు. నీట్ కు వ్యతిరేకంగా మాట్లాడటం ఒక 'దారిమళ్లించే వ్యూహం' అని అమిత్ షా చేసిన వ్యాఖ్యలను స్టాలిన్ ఖండించారు. "నీట్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న 20 మంది తమిళనాడు విద్యార్థులు కూడా దారి మళ్లించేందుకే అలా చేశారా?" అని ప్రశ్నించారు. ఐదు రాష్ట్రాల్లో నీట్ అవకతవకలపై జరుగుతున్న సీబీఐ విచారణలపై ముందు సమాధానం చెప్పాలని స్టాలిన్ డిమాండ్ చేశారుదివంగత అన్నాడీఎంకే నాయకురాలు జయలలిత అవినీతి కేసులను గుర్తు చేస్తూ, బీజేపీ ఇప్పుడు నైతికత గురించి ఎలా మాట్లాడగలదని స్టాలిన్ ప్రశ్నించారు. "బీజేపీ ఆమె పార్టీతో పొత్తు పెట్టుకుంటే, అవినీతి గురించి విశ్వసనీయంగా మాట్లాడగలదా?" అని అడిగారు.

# రాష్ట్రపతికి డెడ్ లైన్ విధించిన సుప్రీంకోర్టు...

- రాష్ట్రపతికి బిల్లులపై నిర్ణయానికి 3 నెలల గడువు
- గడువు దాటితే కారణాలు చెప్పాలన్న సుప్రీంకోర్టు.
- రాష్ట్రపతి తిరస్కరిస్తే కోర్టును ఆశ్రయించవచ్చని ప్రభుత్వాలకు సూచన
- మంత్రి మండలి సలహా మేరకే గవర్నర్ల నిర్ణయాలు ఉండాలని స్పష్టీకరణ
- తమిళనాడు ప్రభుత్వ పిటిషన్ పై విచారణలో సుప్రం కీలక వ్యాఖ్యలు



ఇకపై బిల్లుల ఆమోదంలో జాప్యానికి తావుండరాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను గవర్నర్‌లు నిర్ణీత సమయంలో ఆమోదించాల్సిందేని ఉద్ఘాటించింది. లేదంటే వారి చర్యలను న్యాయ సమీక్షకు గురిచేస్తామని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన బిల్లులను కూడా మూడు నెలల్లోపు పరిష్కరించాలని ఆదేశించింది. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానం నేడు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచిన 10 బిల్లులను సుప్రీంకోర్టు క్లియర్ చేసిన నాలుగు రోజుల తర్వాత ఈ తీర్పు వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు ఉన్న అధికారాలను గుర్తు చేస్తూనే, బిల్లులను ఆమోదించకుండా నిరవధికంగా నిలిపి ఉంచడాన్ని కోర్టు తప్పుబట్టింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపితే, రాష్ట్రపతి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్దేశించిన గడువును అనుసరించాలని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆలస్యమైతే, అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రానికి తెలియజేయాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం అడిగిన ప్రశ్నలకు రాష్ట్రాలు సహకరించాలని సూచించింది. గవర్నర్ బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపినప్పుడు, రాష్ట్రపతి తిరస్కరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది.

# కలర్ ల్యాబ్ లో కత్తులతో దారుణ హత్య

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం...**

నకిరేకల్ లో ఫోటోగ్రాఫర్ సభ్యుల నిరసన ర్యాలీ...ఏప్రిల్ 12 నకిరేకల్ ( నిజం చెపుతాం ) శుక్రవారం రాత్రి దుండగుల చేత దారుణమైన హత్యకు గురైన నకిరేకల్ పట్టణానికి చెందిన సురేష్ మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ పట్టణం లో శనివారం పట్టణంలోని ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులు సురేష్ హత్యకు నిరసనగా భారీగా ర్యాలీ నిర్వహించారు వివరాల్లోకెళ్తే మృతుడు గద్దపాటి సురేష్ నకరేకల్ వాసి ఈయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు నల్గొండ రామగిరి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో గీతాంజలి కాంప్లెక్స్ లోని తన కలర్ ల్యాబ్ లో శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల 30 నిమిషాల సమయంలో గుర్తుతెలియని



దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేశారు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియనున్నవి

# దంటిక అశోక్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్12,(నిజం చెపుతాం):కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆయన క్యాంపు కార్యాలయంలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలన్నారు.రాజకీయంగా ఇంకా పదవులతో ముందుకు సాగాలన్నారు.కాంగ్రెస్ పాలన గురించి ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలబడి గ్రామాలలో సేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ కౌన్సిలర్ భరత్,కాంగ్రెస్ పార్టీ గుట్ట అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్,బలరాం తదితరులు,పాల్గొన్నారు.



# చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవకాశం

**- కల్పించినందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడే రఘు**

సంస్థాన్ నారాయణపురం,జనగాం,ఏప్రిల్12,(నిజం చెపుతాం సంస్థాన్ నారాయణపురం చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త,రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని లోడే రఘు కి స్థానం కల్పించినందుకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు రఘు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ఉన్నత స్థానం కల్పించడంలో వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఎమ్మెల్యే కోమటిరెడ్డి



రాజగోపాల్ రెడ్డి ఎల్లవేళల ముందు ఉంటారని ఈ సందర్భంగా రఘు చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# సాధువెల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

యాదగిరిగుట్ట,ఏప్రిల్12(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామంలో అజీవ ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం అజీవ ఎఫ్ పి ఓ డైరెక్టర్ కోక్కలకొండ అరుణ,సాధువెల్లి తాజా మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామిరెడ్డి తో కలసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీస్ సంస్థ డైరెక్టర్ కోక్కలకొండ నిమ్మయ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుంకె ప్రసాద్,మీస వెంకటేశం,అజీవ సీఈఓ మహేష్,మీస(ఈటీవీ) వెంకటేశ్, ఏనుగుల నర్సింగరావు,వెంకటేష్,ఇంజ శ్రీను, కిష్టయ్య మరియు రైతులు పాల్గొన్నారు.



# డిండి మండల కేంద్రంలోని బి.ఎస్.ఎన్.ఎల్ సిగ్నల్స్ సమస్య

- కార్యాలయానికి కి తాళం- కానరాని ఉద్యోగులు,
వినియోగదారులకు తప్పని ఇబ్బందులు
పేరుకే మండల కేంద్రంలో బీఎస్ఎన్ఎల్ టవర్ కంటికి కనబడని నెట్ వర్క్

డిండి (గుండ్ల పల్లి) ఏప్రిల్12 నిజంచేపుతాం:డిండి మండల కేంద్రంలో బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ కు తాళం పేరుకే ఉద్యోగులు ఆఫీసులో కంటి కి కానరాని వైనం. బ్యాకప్ లేని బ్యాటరీలు, జనరేటర్ ఉన్నా , కరెంట్ పోయినపుడు ఆన్ చేయడానికి ఎవరు లేకపోవడంతో, వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు వాపోతున్నారు.
సిగ్నల్స్,నెట్వర్క్ లేక ప్రజల చరవానులు పనిచేయక ఏమి చేయలేని దీనావస్థలో పట్టణ వాసులు, సాదక భాధలు చెప్పుకోవడానికి ఒకే ఆయుధం చరవాని అది పనిచేయని కారణంగా స్థానికులు మనోవేదనకు గురవుతున్నారు.
ఆఫీసులోలోపల చెత్త పేరుకుని పోయి, చుట్టూ చెట్లతో నిండి ఉంది. ఉద్యోగులు ఆఫీస్ ను చూసిన పాపన పోలేదు,ఇక్కడ పని చేసేవారు ఎక్కడో ఉండి జీతాలు తీసుకుంటూ తమ కాలం వెళ్లదీస్తున్నారు అని మండల ప్రజలు అనుకుంటున్నారు.
ఆఫీస్ లోపల చెత్త ,సామాన్లు ,చిందర వందరగా పడివున్న ఎవరు పట్టించుకో పోవడం గమనార్హం.ఆఫీస్ లోపల రూంలో. కోతులు ఆవాసాలుగా ఏర్పరుచుకున్న ఆఫీస్ తాళం తీసి చూసే వారే కరువయ్యారని డిండి లో నెట్ వర్క్ సమస్య, (బీఎస్ఎన్ఎల్)




కస్టమర్ కేర్ కు సంప్రదించిన మాకేమీ తెలియదు అక్కడ విధులల్లో,ఎవరున్నారో కూడా తెలవదన్నట్లు , ఎవరున్నారో కూడా సమాచారం తమవద్ద లేనట్లు , దాట వేయు ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు.

# డిండి పట్టణం లో పేరుకేపెద్ద బిఎస్ఎన్ఎల్

టవర్, పని చేయని నెట్ వర్క్, చాలా ఏళ్లుగా ప్రజలు బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు గా ఉంటూ ప్రజలు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు , వినియోగదారులకు కొత్తకొత్త ఫీచర్లతో దగ్గర కావాల్సిన పరిస్థితిలో ప్రజలను ఇబ్బంది లేకుండా చూడాల్సింది పోయి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని , ఇప్పటికైనా సంబంధిత బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు స్పందించి ప్రజలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, వెంటనే బిఎస్ఎన్ ఎల్ టవర్, మరియు ఆఫీస్ ఉద్యోగులు తమ తమ విధుల్లో చేరి, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తారని డిండి మండల ప్రజలు కోరుతున్నారు.



# వంట గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులపై పెనుభారం

**- సంపన్నులకు లాభం చేకూర్చే విదంగా మోదీ విధానాలు - కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ**

డిండి ఏప్రిల్12 నిజంచెపుతాం:డిండి మండల కేంద్రములో నేడు కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్లపై రూ.50 లను అదనంగా పెంచడం వల్ల సామాన్య,మధ్య తరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చి రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి లు ఆగ్రహం వ్యక్తం చేశారు.వంట గ్యాస్ సిలిండర్ల ధర పెంపుదలకు నిరసన గా శుక్రవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో శ్రీశైలం -హైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ చర్య 'మూలిగే నక్కపై తాటి పండు పడిన' చందంగా ఉందని వారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడానికి రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తుంటే కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతుందని వారు విమర్శించారు.కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రజల మీద మాత్రం ఆర్థికభారం మోపుతుందని, ఎల్పిజి సిలిండర్లపై సాధారణ వినియోగదారులకు ఇచ్చే రూ.250 లు సబ్సిడీని వెంటనే పునరుద్ధరించాలని అన్నారు.శుద్ధమైన వంట గ్యాస్ కావాలని కోరుకోవడం విలాసవంతమైన జీవితమేమీ కాదని,అది ప్రజల మౌలిక అవసరం,ప్రజలహక్కు అనీ స్పష్టం చేశారు.మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలు దేశంలో రోజు రోజుకూ అసమానతలను మరింత లోతుగా పెంచుతున్నాయని,ఎల్పిజి పై రూ.50 లు ధరను కేంద్రం పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు.ఈ పెరిగిన భారాన్ని ఉజ్వలపథకం కింద వంటగ్యాస్ సిలిండర్లు తీసుకున్న పేద లబ్ధిదారులపై కూడా పడేశారని ఉజ్వలపథకం కింద గ్యాస్ కనెక్షన్లు తీసుకున్న లబ్ధిదారులకు సిలిండరు ధరను రూ.500 నుండి రూ.550 లకు పెంచి వినియోగదారులకు చెల్లించే సిలిండరు ధరను రూ.803 నుండి రూ.853లకు పెంచారన్నారు.ఇప్పటికే దేశంలో లక్షలాదిమంది ప్రజలు పెరిగిన ఆహార ద్రవ్యోల్బణం, ఆదాయాలు తగ్గిపోవడం, ఇంధన ధరల పెరుగుదల వంటి సమస్యలతో కకావికలమవుతున్నారని ఇప్పుడు యాభై రూపాయలు అదనపు భారం వేసి కార్మికవర్గ జీవన భృతిపై మరోసారి దాడి చేయడమేనని ఆయన విమర్శించారు.బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండీ వంటగ్యాస్ సిలిండరు ధరలు



గణనీయంగా పెరుగుతున్నాయని , ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు చరిత్రాత్మకస్థాయిలో క్షీణస్థాయిలో ఉన్న ప్పుడు కూడా వంటగ్యాస్ ధరలు మనదేశంలో బాగా పెరిగాయని ముడిచమురు ధరల తరుగుదలవల్ల కలిగే ప్రయోజనాన్ని సామాన్య ప్రజలకు వర్తింపజేయకుండా చమురు కంపెనీ లకు, ప్రైవేటు కార్పొరేట్లకు కట్టబెట్టిన మోదీ ప్రభుత్వం ఎల్పిజి సబ్సిడీ వ్యవస్థను పూర్తిగా లేకుండా చేసిందని వారన్నారు. దీనివల్ల పేదలు, మధ్యతరగతి వర్గాలు మార్కెట్ ఒడిదొడుకుల బారిన పడి అతలాకుతలమవుతున్నారని అన్నారు.ఇప్పుడు ప్రభుత్వం మరోసారి పెట్రోలు, డీజిలుపై ఎక్సైజు సుంకాలను పెంచిందని ఆర్థిక వ్యవస్థ సమస్యలవలయంలో చిక్కుకున్న తరుణంలో కూడా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని,ఈ పరిస్థితుల్లో సామాన్య, పేద ప్రజలపై భారాలు వేయవద్దని అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,కార్యవర్గ సభ్యులు కేశవులు, నూనె వెంకటేశ్వర్లు,గోరటి వెంకటయ్య,ఎలిమినేటి హుస్సేన్,నాయకులు శాఖ కార్యదర్శులు వంకేశ్వరం చక్రి, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, లక్ష్మ రెడ్డి, వెంకటయ్య, ఎ ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఎ ఐ.ఎస్.ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలాభిషేక చేసిన పద్మశాలి సంఘం పుట్టపాక

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్12,(నిజం చెపుతాం):పద్మశాలి సంఘం పుట్టపాక ఆధ్వర్యంలో తేది.10/04/2025 న మేమిచ్చిన వినతి పత్రం స్వీకరించి నేతన్న పొదుపు పథకం లో భాగంగా అనుబంధ చేనేత కళాకారునికి 600 రూపాయలు బదులుగా,800 రూపాయలు పొదుపు చేసుకునేందుకు అవకాశం ఇచ్చి తేది.11/04/2025 న జీవో విడుదల చేసినందుకు,అతి త్వరలో చేనేత రుణ విముక్తి కల్పించబోతున్న తెలంగాణ రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పుట్టపాక పద్మశాలి సంఘం ఇచ్చిన వినతి పత్రానికి స్వీకరించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,కి చేనేత,జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,కి ఉమ్మడి జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వెన్నంటి ఉండి ముందుకు నడిపిస్తున్న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి,కి యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ చిక్క వెంకటేశ్వర్లు,కు ధన్యవాదాలు తెలియజేస్తూ,జిల్లా ఉపాధ్యక్షులు సామల భాస్కర్ ఆధ్వర్యంలో పుట్టపాక పద్మశాలి సంఘం స్థలం వద్ద పద్మశాలి సంఘం పుట్టపాక అధ్యక్షులు గజం హనుమంతు అధ్యక్షతు కార్యవర్గం,పద్మశాలి కుల బాంధవులతో కలిసి పాలాభిషేకం చేసినారు.తదనంతరం అసంపూర్తిగా ఉన్న పుట్టపాక పద్మశాలి సంఘం భవనం నకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధులచే పుట్టపాక సంఘ భవనం పూర్తి చేయుట.చేనేత కళాకారులకు ఎల్లవేళలా పని కలుగుతూ,మార్కెటింగ్ సౌకర్యం ఉండే విధంగా దేవుని కృప ఉండాలని శ్రీరామ కోటి గీతా యజ్ఞం మే నెలలో చేయుటకు తీర్మానం చేయడం జరిగినది.చేనేత వృత్తిని కాపాడుకొనుటకు,పుట్టపాక గ్రామాన్ని పర్యాటక స్థలంగా అభివృద్ధి చేయుటకు పద్మశాలి సంఘం భవనం వద్ద ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మగ్గం నేస్తున్న విగ్రహం ఏర్పాటు చేయుటకు తీర్మానం చేయడం జరిగినది.అభయ హస్తంలో భాగంగా జియో టాగ్ ఉన్న చేనేత కళాకారుల వెరిఫికేషన్ అనంతరం పెండింగ్లో ఉన్న వారందరికీ నేతన్న పొదుపు పథకం వర్తించేలా చేయడం.జియో ట్యాగ్ నెంబర్ లేని చేనేత కళాకారులకు నూతన జియో ట్యాగ్ నెంబరు వచ్చే విధంగా చేయడం.జియో ట్యాగ్ గుర్తింపు ఉన్న ప్రతి చేనేత కళాకారునికీ అధునాతనమైన స్టాండ్



మగ్గం 90 శాతం సబ్సిడీతో ఇప్పించడం.చేనేత ముద్ర రుణాలు తీసుకున్న వారందరికీ చేనేత రుణమాఫీ వర్తించే విధంగా కృషి చేయడం.అర్హత కలిగిన పద్మశాలి చేనేత కళాకారులకు పెన్షన్ ఇప్పించడం వంటి తదితర అనేక సంక్షేమ పథకాలను వర్తించేలా పుట్టపాక పద్మశాలి సంఘం కృషి చేస్తుందని పుట్టపాక పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం హనుమంతు,కార్యవర్గం తెలియజేశారు.ఈ యొక్క పాలాభిషేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి భాస్కర్,యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షులు గజం పుష్పలత,పద్మశాలి సంఘం తిరందాసు దశరథ,ప్రధాన కార్యదర్శి గూడెల్లి బాలరాజు,ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు,పానుగంటి వెంకట్రావు,కోశాధికారి ఐటిపాముల శంకర్,సహాయ కార్యదర్శి రావిరాల మల్లేష్,చెరుపల్లి అఖిల,కార్యవర్గ సభ్యులు గజం నరసింహ,కోడి శివరాములు,చిలుకూరి రమేష్,గంజి శంకరయ్య, తడక వెంకటేశ్వర్లు,గజం రమేష్, శ్రీమతి గుండు చంద్రకళ,చెరుపల్లి బావనాఋషి,కుకుడాల నరసింహ,గంజి యాదగిరి,సామల శ్రీనివాస్,చెరుపల్లి లక్ష్మయ్య,కేమ మారయ్య, రుద్ర స్వామి,గుర్రం శ్రీను,పానుగంటి ప్రసాద్,పిల్లలమర్రి శ్రీనివాసులు,గజం ఉమా శంకర్,కోడి లింగయ్య,గుర్రం భాస్కర్,గుండు చంద్రశేఖర్,గజం శ్రీనివాసులు,కొలను బుచ్చి రాములు,పులిపాటి వెంకటేశం,సామల హర్షిత్,నారాయణ నారాయణ,ఈపూరి రాములు,మునగాల చంద్రశేఖర రావు,రాపోలు రంగయ్య,పానుగంటి పద్మ,గంజి కమలమ్మ,చిలుకూరి కవిత,సామల సరస్వతి,కొలను సుగుణ,గంజి సువర్ణ,ఈపూరి కమలమ్మ,తదితర పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.


# బీఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి

రాజపేట,ఏప్రిల్12 (నిజంచెపుతాం)ఈనెల 27వ తేదీన మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు రాజాపేట మండలం నుండి ఎత్తున పార్టీ శ్రేణులు కదలి రావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. చలో వరంగల్ వాల్ పోస్టర్ ను శనివారం రాజపేట మండలంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,మండల పార్టీ సెక్రెటరీ భాస్కర్ గౌడ్,గుంటి మధుసూదన్ రెడ్డి,ఠాగూర్ ప్రమోద్ సింగ్,ఎర్ర గోకుల జస్వంత్,పల్లె సంతోష్ గౌడ్,గోపగాని యాదగిరి గౌడ్,బెడిదే వీరేశం,కట్కం స్వామి,ఏమ్మా భాస్కర్, గొల్లూరి శ్రీకాంత్,షాగర్ల పరమేష్,గోపగాని శ్రీనాథ్, గంధమల సురేష్, అబ్దుల్ ఆబిద్ పాల్గొన్నారు.



# ప్రకృతిని కాపాడటమే మనము వనజీవి రామయ్యకు అందించే నిజమైన నివాళి





**- లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్.**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి రవి ఏప్రిల్ 12(నిజం న్యూస్)వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదాన్ని తన జీవితానికి అనువయించుకొని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, మొక్కలే ప్రాణంగా జీవించిన పద్మశ్రీ వనజీవి రామయ్య గారికి లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ నివాళులు అర్పించారు. ప్రకృతిని కాపాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడమే మనము రామయ్య గారికి అందించే గొప్ప నివాళి అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇటీవల లీడ్ గ్రంథాలయాన్ని సందర్శించిన రామయ్య గారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. వారి ఆశయ సాధనకు ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసుల శోభారాణి, ఉపాధ్యాయులు నందగోపాల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి..

**- లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.మే 20 నా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.**

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 11,( నిజ%శీ% న్యూస్).కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడులు కార్మికులపాలిటీ మరణ శాసనాలని ఆవి అమల్లోకి వస్తే కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారతారని వాటిని వెంటనే రద్దు చేయాలని అందుకని మే 25 జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. శనివారం సిఐటియు కార్యాలయంలో వాసం దుర్గారావు అధ్యక్షతన జరిగిన సిఐటియూ పట్టణ స్థాయి సమావేశంలో రాజు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ సర్కారు కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు బానిసలుగా చేయడం కోసం కొత్త లేబర్ కోడ్లను తీసుకొని వచ్చారని అవి అమల్లోకి వస్తే కార్మికులు యాజమాన్యాలకు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మిక చట్టాలు, హక్కులు సాధించారని వాటిని రద్దు చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అన్నారు. లేబర్ కోళ్లు అమల్లోకి వస్తే 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తారని, సామాజిక భద్రత పథకాలను తగ్గిస్తారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి అప్పజెప్తారని ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు ఐక్యమై మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నాయని దానిలో కార్మిక వర్గం అంతా భాగస్వామ్యులు కావాలని కోరారు. సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ, కార్మికుల యొక్క దీక్షా దినమైన మే డే ను పట్టణంలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. మేడే సందర్భంగా పెద్ద ఎత్తున అరుణ పతాకాలను ఎగురవేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కోటేశ్వరరావు, స్నేహబిందు,ఆండాలు,వెంకన్న, రవి, బాలు,జనార్ధన్, హేమ, లక్ష్మణ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం గడువుని పెంచాలి

**- ఎమ్మార్పీఎస్-తెలంగాణ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 12: రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువును పెంచాలని ఎమ్మార్పీఎస్-తెలంగాణ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్-టిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రాజీవ్ యువ వికాసం పథకం ఆన్లైన్ ప్రక్రియలో తీవ్ర సర్వర్ బిజీ పరిస్థితిని ఎదుర్కొంటుందని ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు చివరి తేదీ ప్రకటించినప్పటికి 10 వ తేదీ నుండి సర్వర్ ఓపెన్ కాక సామాన్య ప్రజానీకం తీవ్ర గందరగోల పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా మూడు రోజులు సెలవు దినాలు ఉండడంతో ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉండడం వల్ల కూడా సామాన్య ప్రజానీకం అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి గనుక ఉన్నట్లయితే వెంటనే రాజీవ్ యువ వికాసం పథకం యొక్క తేధీని పొడిగించి, సర్వర్ సమస్యను పరిష్కారించి సామాన్య ప్రజానీకానికి అందుబాటులో తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల దేవరాజు మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ శీలపాక హరీష్ మాదిగ మరియు మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టం గురించి పూర్తిగా తెలియని అవివేకి- ప్రతి ఎన్నికలకో పార్టీలు మార్చే బిజెపి నాయకులు రాజవర్ధన్ రెడ్డి



**- అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉంటున్న మహబూబాబాద్ లో మీ అవివేకమైన మాటలతో మతాల చిచ్చు పెట్టకండి.**

**- గతంలో రెండు సార్లు మీరు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తే మహబూబాబాద్ నియోజకవర్గంలోని ముస్లింలు మీకు ఓట్లు వేసిన సంగతి మర్చిపోయారా?.**

**- ముస్లిం సమాజం బాగుకోసం స్థాపించుకున్న వక్ఫ్ బోర్డులో ముస్లిం ఏతరులు సభ్యులుగా ఎందుకు ఉండాలో చెప్పండి రాజ వర్ధన్ రెడ్డి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12,( నిజం న్యూస్).మూడు రోజుల క్రితం మహబూబాబాద్ లో పత్రిక సమావేశం పెట్టి, వక్ఫ్ చట్ట సవరణ బిల్లు వల్ల ముస్లింలకు లాభం జరుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు రాజవర్ధన్ రెడ్డి ప్రకటించడం ఆయన అవివేకానికి నిదర్శనం అని ఆహమ్మద్ ఖాన్. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ అన్నారు . అలాగే "త్రిపుల్ తలాక్ బిల్లు" వల్ల "ముస్లిం మహిళలకు న్యాయం జరిగిందని" చెబుతున్న రాజ వర్ధన్ రెడ్డి ,మీ నాయకుడు "నరేంద్ర మోడీ వల్ల ఆయన భార్యకు ఏం లాభం జరిగిందో చెప్పాలి."ముస్లింలకు న్యాయమే చేసే ఉద్దేశం బిజెపి ప్రభుత్వానికి ఉంటే, ముస్లింలకు పార్లమెంట్ టికెట్లు ఎందుకు ఇవ్వలేదు?వక్ఫ్ సవరణ చట్టం వల్ల ముస్లింల ఆస్తులను దోచుకోవడానికి, ముస్లింలను వేధించడానికి, ముస్లింలపై దాడులకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తువుంటే, పదవుల కోసం పార్టీలు మారే మీలాంటి వాళ్ళు అనవసరంగా తప్పుడు ప్రచారం చేసి,ప్రతిపక్షాలను, వామపక్షాలను వక్ఫ్ బిల్లును వ్యతిరేకించే ముస్లింలను విమర్శించడంతగదు.రాష్ట్రంలోఉన్న అన్ని పార్టీల్లో చేరిన మీరు, ఈమధ్య కొత్తగా బిజెపిలో చేరి ముస్లిం లను విమర్శించడం, ముస్లిం సమాజాన్ని తక్కువ చేసి మాట్లాడడం మంచి పద్ధతి కాదు.దేశవ్యాప్తంగా ముస్లింల మీద, క్రిస్టియన్ ల మీద, దళితుల మీద, ఆదివాసుల మీద దాడులు జరుగుతుంటే మీకు కనపడలేదు కానీ, ఎక్కడో దూరంగా ఉన్న కాశ్మీర్ మాత్రం కనిపించిందా?ఇప్పటికైనా ఆరు నెలలకు ఒకసారి మహబూబాబాద్ కు వచ్చి, పత్రిక సమావేశాలు పెట్టి అవివేకవంతమైన పత్రిక ప్రకటనలు చేసి, ముస్లింలను తక్కువ చేసి మాట్లాడడం మానుకోండి.అసలు వక్ఫ్ అంటే ఏమిటో, దాని నియమాలు ఏమిటో, మొదలు తెలుసుకోండి.ముస్లిం సమాజం బాగుకోసం స్థాపించుకున్న "వక్ఫ్ బోర్డు" లో ముస్లిమేతరులు సభ్యులుగా ఎందుకు ఉండాలో చెప్పండి.గతంలో రెండుసార్లు మీరు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తే, మహబూబాబాద్ నియోజకవర్గంలో ముస్లింలు మీకు ఓట్లు వేసిన సంగతి మర్చిపోకండి. అన్ని మతాల వారు కలిసిమెలిసి ఉంటున్న మహబూబాబాద్ లో మీ అవివేకమైన మాటలతో మతాల మధ్య చిచ్చు పెట్టకండి.

# కొత్తపల్లిగోరి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా





**- రూ.125 లక్షలతో మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**- చిన్నకోడెపాకలో జీపీ బిల్డింగ్, పల్లె దవాఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**- కొత్తపల్లిగోరిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే..**

**- రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే..**

జయశంకర్ భూపాలపల్లి, కొత్తపల్లిగోరి (నిజం చెపుతాం) ఏప్రిల్ 12: భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి నూతన మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి, నియోజకవర్గంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలంలోని దామరంచపల్లి, చిన్నకోడెపాక, విజ్జయ్యపల్లి, కొత్తపల్లిగోరి, నిజాంపల్లి గ్రామాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ పర్యటించారు. రూ.125 లక్షలతో ఆయా గ్రామాలల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. చిన్నకోడెపాక గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానాను కూడా ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుండి మజీద్ వరకు రేగొండ ఉమ్మడి మండల అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. పాదయాత్ర అనంతరం మజీద్ సెంటర్ లో బాపూజీ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేశారు. అనంతరం అక్కడున్న ప్రజలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన కొత్తపల్లిగోరి మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రోజుకు సుమారు పద్దెనిమిది గంటల పాటు పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, ప్రజల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో సరైన మౌలిక, వైద్య సదుపాయాలు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రంలో మరిన్ని పల్లె దవాఖానాలు నిర్మించేందుకు సీఎం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

# పేదలకు కడుపునిండా సన్న బియ్యం బువ్వ

**- దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు**

**- పేదవారి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం**

**- గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్**





గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 12 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామంలో శనివారం రోజున గిరిజన ప్రాథమిక సహకార సంఘం నిత్యవసర వస్తువుల విక్రయాశాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు,గడిల రమేష్,యూత్ మండల ఉపాధ్యక్షులు సనుప సుదర్శన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.డీలర్ సుందర్ సన్న బియ్యం అందించారు. కార్యక్రమంలో గడిల రమేష్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అందరికీ సన్న బియ్యం బువ్వ అందిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదల ఆశాజ్యోతి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి కొద్ది నెలల్లోనే తెలంగాణ ప్రజలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రంలోనే కాకుండా అటు జిల్లాలోనూ గ్రామాలలోనూ అందర్నీ తనతోబుట్టులా కాపాడుకుంటున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో దారం.జాని, గాదె రవీందర్ రెడ్డి, జమాల్ మియా, పబ్బోజు రాజు, జక్క స్వామి బిక్కు తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# పోషణ పక్షోత్సవాలు..



గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 12 నిజం చెబుతాం గూడూరు మండలం లో పడమర ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది గర్భిణీ స్త్రీలు బాలింతలు గర్భం దాల్చిన దగ్గర నుండి వెయ్యి రోజుల వరకు తీసుకునే జాగ్రత్తల ముఖ్యంగా తల్లిపాలు ప్రాముఖ్యత పోషకాలు ఉన్నట్టు వంటి మొలకెత్తిన చిరుధాన్యాల గురించి వివరించినారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పి సమ్మక్క ఆశ ఎన్ గీత తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# వనజీవి రామయ్య మరణం ప్రకృతికి తీరని లోటు

**- వనజీవి రామయ్యకు నివాళులు అర్పించి, రామయ్యకు గుర్తుగా మొక్కను నాటారు.**

**- రామయ్య తో నాకు ఉన్న అనుబంధం(8సంవత్సారాలు) మరువలేనిది.**

**- మార్చి 6న రామయ్య దంపతులకు మొక్క ఇచ్చిన దృశ్యం.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11,( నిజం న్యూస్).వనజీవి రామయ్య మృతి ప్రకృతి కి తీరని లోటు అని హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న అన్నారు.వారి మరణ వార్త విని ద్విగ్భ్రాంతికి గురికావడం జరిగింది. రామయ్య లేక పోవడంతో ప్రకృతి కూడా కన్నీరు పెట్టుకుంది.వృద్ధ వయస్సులొ కూడా చెట్లే పెంపకమే లక్ష్యంగా భావించి, చెట్ల సంరక్షణ కోసం తన జీవితన్నె త్యాగం చేసి.నేటి తరం గుర్తుపెట్టుకుని, ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటి అభివృద్ధికి పాటుబడినప్పుడే వారి ఆశయానికి నిదర్శనమని దైద వెంకన్న ఆన్నారు. వనజీవి రామయ్య కి నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య దంపతులు.కొట్టు సాంబయ్య.వరంగల్ప్రకాష్.పాల్గొన్నారు.నా తుది శ్వాస వరకు మీ అత్మ శాంతి కొరకే మొక్కలు నాటుతా.

# గావ్ చలోబిబస్తి చలో అభియాన్ కార్యక్రమం

**- తొర్రూరు బిజెపి పట్టణ అధ్యక్షులు పైండ్ల రాజేష్**

తొర్రూరు ఏప్రిల్ 12(నిజం చెప్పుతాం)బిజెపి జాతీయ పార్టీ పిలుపుమేరకు గావ్ చలో-బస్తీ చలో అభియాన్ కార్యక్రమం లో 15వ వార్డులో ,సమస్యలను తెలుసుకుంటున్న , బిజెపి తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు, పైండ్లరాజేష్ , 15త్ వార్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో త్రాగునీరు లేదు మరియు డ్రైనేజీ కాల్వ సమస్య కూడా ఉంది అని కాలనీవాసులు తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో, 15వ వార్డు ,బూత్ అధ్యక్షుడు, సరివి వెంకటేష్ , బిజెపి సీనియర్ నాయకులు , మరియు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

తొర్రూరు ఏప్రిల్ 12(నిజం చెప్పుతాం) విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని జమస్థాపురం గ్రామ శివారు రూప తండాలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రైతు భూక్య రవి తన పొలం వద్ద ఎద్దులను మేత మేపుతుండగా పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు ఒక ఎద్దు వెళ్లగానే షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.వ్యవసాయ పనులకు ప్రధాన ఆధారమైన ఎద్దు మృతి తో కుటుంబం ఆర్ధికంగా నష్టపోవడంతో రైతు దంపతులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఎద్దులు మృతి చెందిందని బాధిత రైతులు ఆరోపించారు.ప్రభుత్వం ఆర్థిక సాయం అందచేసి కుటుంబాన్ని ఆదుకోవాలని తొర్రూరు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్



రావు అధికారులను కోరారు.

# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి...

**- ఇప్ప చెట్లను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది....**

**- అంగన్వాడి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం.... మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పోషణ పక్షం కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రం, కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి కార్యక్రమాన్ని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలోని ఇప్పపువ్వు చెట్లను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇప్పపుతో చేసిన లడ్లు తిన్న ప్రతి ఒక్కరికి రక్తం పెరుగుతుందని, ఇలాంటి వ్యాధులు దరిశోకమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో విప్పు పువ్వులు సేకరిస్తున్న గుత్తి కోయ మహిళలు ఇప్పపు లడ్లను చేసి పంపిణీ చేయడం అర్శించదగ్గ విషయమని, ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిత్తు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పసుపు, కారం తయారు చేయడంలో ఆదివాసి మహిళలు నిమగ్నమయ్యారని అదే తరహాలో పలుచోట్ల నాణ్యత లోపించకుండా పలు రకాల వస్తువులను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న టీచర్లు చిన్నపిల్లలను తమ పిల్లలుగా భావించి మంచి ఆహారం అందజేయాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారి



వేతనాలు పెంచడమే కాకుండా పదవీ విరమణ చేసే సమయంలో ఇచ్చే డబ్బులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరో వారం రోజులలోగా 14 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కల్తీ లేని ఆహారం తీసుకొని ఆరోగ్యకరంగా ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు ఆశ వర్కర్లు ఆరోగ్యం పట్లతీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి తెలుపాలని అన్నారు. ఆశ వర్కర్లు గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి అందవలసిన పోషక పదార్థాలను అందించడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మెనూ ప్రకారం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆశా వర్కర్లు కృషి చేయాలని అన్నారు. అనంతరం వికలాంగులకు చెక్కులు పంపిణీ,తల్లిని తండ్రిని కోల్పోయిన పిల్లల పోషణ చూసేవారికి చెక్కులను, వికలాంగులకు సైకిళ్లను, కార్యక్రమంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు, చిన్నపిల్లలకు భోజనం తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు వికలాంగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం





**- పేదల అభిప్రాయం మేరకే పలు పథకాల అమలు.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో 33 కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్ల పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తాను ములుగు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం పలు పథకాలనుప్రవేశపెడుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి మండలంలోని జంగాలపల్లి గ్రామం నుండి జగ్గన్న గూడెం గ్రామం వరకు 33 కోట్ల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రాయిని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక సంవత్సరాలుగా లోతట్టు ఏజెన్సీ గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాలకులకు మొరపెట్టుకున్నప్పటికీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, గ్రామాలలో రోడ్లు పనులే కాకుండా జంగాలపల్లి గ్రామం నుండి జగ్గనగూడెం గ్రామం వరకు చేపట్టిన ప్రధాన రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. జగ్గన్నగూడెం గ్రామం వద్ద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో లోవల్ బ్రిడ్జి నిర్మించింది అని అయినప్పటికీ ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు రెండు పంటలు పండించుకోవడానికి కాల్వల ద్వారా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని, లక్నవరం సరస్సులో నిత్యం నీరు నిల్వ ఉండే విధంగా స్టోరీ చేయడం జరుగుతుందని వివరించారు. ఏజెన్సీ గ్రామాలలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం లోగా చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెనుకబడిన ప్రజల కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నానని, రానున్న రోజులలో ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మార్వో విజయ భాస్కర్, పంచాయతీరాజ్ ఇ, ఇ, అజయ్ కుమార్, ఆయా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# తిండిలో తేడా వద్దనే సన్న బియ్యం పంపిణీ

**- ప్రతి ఒక్కరు సన్న బియ్యం తీసుకోవాలి.మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ధనికుడు పేదవాడు ఒకే రకమైన బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం తాడ్వాయి మండలం మండల తోగు గుత్తి కోయగూడెంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి గుత్తి గూడెం లో పాఠశాలలో పిల్లలు, గుత్తి కోయ ప్రజలతో కలిసి సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని భుజించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సన్నం బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రానున్న రోజులలో రేషన్ కార్డు లేని నిరుపేదలందరికీ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.



జిల్లాలో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున రెండు లక్షల 57 వేల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఆదివాసి గుడాలలో ఏజెన్సీ గ్రామాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ అర్హులైన వారందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం మండల తోగు గూడెం వాసులతో కలసి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ , గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మాజీ ప్రజా ప్రతినిధులు భోజనం చేశారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం..

తొర్రూరు ఏప్రిల్ 12(నిజం చెప్పుతాం)పోషకాహారం తీసుకోవడం వల్లే సంపూర్ణ ఆరోగ్యమని అంగన్వాడి టీచర్ నడిగడ్డ శైలజ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఎరుకల కాలనీ అంగన్వాడి సెంటర్ లో గర్భిణీలు, బాలింతలు పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా, పల్లి పట్టి, నువ్వుల లడ్డు, జొన్న లడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం, పుట్నాలు, వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి, పోషక విలువలు గల ఆహార పదార్థాలు ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయకురాలు రజిత, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లా పంట నష్టపరిహారం చెల్లిస్తాం





**- ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం.. మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా స్టాపర్:వడగళ్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు, వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని, ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు. వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ, కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో కొల్లు ఫౌండేషన్...

**ා మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం, ఏప్రిల్ 12,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో ప్రజలకు సామాజిక సేవ చేసేందుకు గాను కొల్లు ఫౌండేషన్ ను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నం కోనేరు సెంటర్ లో ప్రజల సౌకర్యార్థం కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభ మయ్యిందని,ఇప్పటికే ఎండలు త్రీవ స్థాయిలో వున్నాయని అన్నారు.ప్రజలు తమ పనులు నిమిత్తం ప్రతిరోజూ బయటకు వస్తుంటారని,ఎండ తీవ్రత కు ఇబ్బందులు ఉంటాయని దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజల కోసం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వం హయాములో అన్న క్యాంటీన్లు మూత పడ్డాయని,అటువంటి సమయంలో తమ కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల కోసం అన్న దానం నిర్వహించామని గుర్తు చేశారు.అలాగే ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు,యువత కోసం యువకేరటాలు వంటి కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు.వేసవి కాలం ముగిసే వరకు ఈ అంబలి నీ ప్రతిరోజూ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ,జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా,పలువురు టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఇంటర్ ఫలితాల్లో మరోసారి మోడరన్ జూనియర్ కాలేజీ విజయభేరి





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో...ఏప్రిల్ 12..నిజం చెపుతాం న్యూస్...శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మోడరన్ జి.ఆర్.సి.జూనియర్ కాలేజ్ మరోసారి అత్యుత్తమ ఫలితాలతో పట్టణ అగ్రగామిగా నిలిచినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సెకండ్ ఇయర్ ఎంపీసీ గ్రూప్ నందు పి. భారతి-987,డి. సత్య నీరజ-986,బి. జస్వంత్-986,డి. శ్రీ అంజి-984,బి. తరుణ్ కుమార్-984,కె. కీర్తిక-983,వి. శ్రీ మహతి-982,ఎస్. కీర్తన-982,జి. వి. సాయి దుర్గా-982,పి. కె. సూర్య ఉదయ్-981మార్కులు,సెకండ్ ఇయర్ బైపీసీ గ్రూప్ నందు పి.ఎల్. సత్య శ్రావ్య-980,సెకండ్ ఇయర్ సిఈసి గ్రూప్ నందు కె. రమ్య-972,ఎంఈసి గ్రూప్ నందు జి. జయ చంద్రిక-972 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్ నందు జి. పూజిత-465,కె లక్ష్మి సత్య-464,సి. హెచ్. భాగ్యశ్రీ 464,బి. సంధ్య-464,ఎ. మనోజ్-463,పి. సంజన-463,టి. రమ్యశ్రీ-463,ఎన్. కౌశిక్-461,ఎం. మౌనిక-461,పి. వైష్ణవి-461,ఎ. దుర్గా సాయి సుజి-461,సి. హెచ్ శ్రీరామ్-460,జె. ముకుంద ప్రియ-460 అలాగే బైపీసీ గ్రూప్ నందు కె. గీతాశ్రీ 433,ఎం. ఆశీరా రావు 432,సిఈ సి గ్రూప్ నందు ఎం. కామేశ్వరి. -475 రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి మరోసారి మోడరన్ విజయ పతాకం ఎగురవేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ.... అకాడమిక్ మార్కులతో పాటు, జేఈఈ,నీట్, ఎంసెట్ నందు తమ విద్యార్థులు అత్యుత్తమ పలితాలు సాధించడం సంతోషదాయకమన్నారు. గ్రామీణ నేపథ్యంతో కూడిన విద్యార్థులను ఇంటర్మీడియట్ లో రాష్ట్రస్థాయి ర్యాంకర్లుగా తీర్చిదిద్దే అత్యుత్తమ అకాడమిక్ ప్లానింగ్ తో విద్యా బోధన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించేలా తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని,విజేతలైన విద్యార్థులను అధినేత జి.వి. రావు ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ అభినందించారు.కార్యక్రమంలో ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్.శ్రీనివాస్, మోడరన్ ఇంటర్మీడియట్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర





మచిలీపట్నం, ఏప్రిల్ 12,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో వేసవికాలం లో ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నంలో ఉన్న తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ను మంత్రి కొల్లు రవీంద్ర శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా నీటి నిల్వలు ఎంత మేర వున్నాయి,వేసవికాలం లో ఎంతమేరకు నీటి అవసరం వుంటుంది,తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.అంతేకాకుండా స్వయంగా సమ్మర్ స్టోరేజ్ లో నీటి నాణ్యతా ప్రమాణాలను కొల్లు రవీంద్ర పరిశీలించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ రాబోయే రెండు నెలల పాటు ప్రజలకు వేసవి కాలంలో కూడా మంచినీటి సరఫరా పూర్తి స్థాయిలో జరిగే విధంగా అన్నిచర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .ప్రస్తుతానికి నాలుగు మీటర్ల వరకు నీటి నిల్వలు వున్నాయని,అవసరం అయితే గరిష్ఠ స్థాయికి నీటి నిల్వలు వుండే విధంగా చూడాలని సూచించారు.అలాగే పంపుల చెరువుల్లో కూడా ముందస్తు నీటి నిల్వలు చేసుకోవాలని అన్నారు.ప్రస్తుతం 50 మీటర్లు వరకు వున్న నిల్వను 80 మీటర్ల వరకు పెంచుకోవాలని అధికారులకు చెప్పారు.వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని స్పష్టం చేశారు.కృష్ణా నది నుండి వాటర్ గ్రిడ్ ఏర్పాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు.దీనివల్ల భవిష్యత్తులో మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వర్గీయ గంధం శోభారాణి ఎనిమిదో వర్ధంతి






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 12 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా చిట్యాల చేయూత అనాధాశ్రమంలో స్వర్గీయ గంధం శోభారాణి ఎనిమిదో వర్ధంతి సందర్భంగా అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. గంధం శోభారాణి గారు చిన్నతనం నుండి చదువులో చురుకైన పాత్ర పోషించేది. వనపర్తి లో ఉన్నత చదువులు ఎంఏ,బిఈడి. చదివినారు. ప్రేమతోటి అందరినీ ఆప్యాయతంగా పలకరించేవారు. ప్రేమకు మహోన్నత శిఖరం, జ్ఞాన శిఖరం. ఆమెలాంటి స్ఫూర్తి ఇప్పుడున్న మహిళలు,యువకులు అందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలి. కార్యక్రమంలో ప్రముఖ కవి జనజ్వాల, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ గంధం నాగరాజు, డి బాలరాజు, జి చందు, మందకృష్ణ మాదిగ, ఎండి రహీం, సిద్దు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

### -ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలి %-% ప్రభుత్వ విప్ ఆది .



చందుర్తి ఏప్రిల్ 12(నిజం న్యూస్):చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ఇందిరా మహిళ శక్తి ధాన్యం కొనుగోలు కేంద్రం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయం మేరకు మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్యలు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆకాంక్ష మేరకు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.జిల్లాలో వరి ధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అవసరమైన పరికరాలు క్యాలీపర్స్, టార్పాలిన్, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రం, తదితర పరికరాలతో పాటు కేంద్రంలో త్రాగునీరు, వేసవి దృష్ట్యా నీడ ఏర్పాటు,తదితర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముందు ముందు వడగళ్ల వానలు పడే ఆస్కారం ఉంటుందని, టార్పాలిన్ కవర్ లను సిద్ధంగా ఉ ంచుకోవాలని తెలిపారు. అనంతరం కిష్టంపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాసిన కవితల పుస్తకం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేను రాసిన పుస్తకం ఆవిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# టిటిడి గోమరణాలపై వైసిపి అసత్య ప్రచారాలు నిరూపించే దమ్ముందా.. చీరాల శాసనసభ్యులు మాలకొండయ్య



బాపట్ల జిల్లా (నిజం చెపుతాం ) ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా టిటిడి పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.అదో నల్లరాయిదానిమీద చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెర లేపారు..కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయే అంటూ చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం. గత ఐదేళ్ల గణాంకాలు చూస్తే ఆవులు వృద్ధాప్యం డెలివరీ సమయాల్లో వ్యాధులతో నెలకు సగటున పది ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయి. గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం వ్యాధులు వంటి కారణాలతో 40 మృత్యువాత పడ్డాయని టిటిడి యాజమాన్యం తెలియజేసింది. ప్రెస్ మీట్ లో చనిపోయినట్టు చూపించిన ఆవుల ఫోటోలు తిరుమలలో వి కాదు ఎక్కడివో వాటిని అడ్డుపెట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారంచేస్తున్నారు.గోశాలలోని సుమారుగా 2700 ఆవులకు జియో టాకింగ్ చేసి ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియో టాకింగ్ తీసేసారంటు విష ప్రచారం చేస్తున్నారు. చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం చేయడం లేదంటూ అర్థరహిత విమర్శలు చేస్తున్నారు సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయుట ఏ ప్రభుత్వం హయాం లోను జరగలేదు, ఏదైనా ప్రమాదంలో గాని అనుమాన స్థితిలో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేయడం జరుగుతుంది. రికార్డు లే ఉంటూ తప్పుడు ప్రచారంస్వయంగా నాస్తికుడని కరుణాకర్ రెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా? వెంకటేశ్వర స్వామి దేముంది ఓ నల్ల రాయి దాన్ని పెకలించేస్తానంటూ గతంలో ప్రకటించలేదా .కోవిడ్ సమయంలో స్వామివారి ప్రసాదాలు కూడా దారి మళ్లించి అపచారులకు పాల్పడిన చరిత్ర కరుణాకర్ రెడ్డి ది కాదా? ఏం కరుణాకర్ రెడ్డి నీ కూతురు స్నేహ రెడ్డి పెళ్లి క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా? మతవిద్వేషాలు రెచ్చగొట్టినందుకు టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేసినందుకు కరుణాకర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు డిపార్ట్మెంట్ కోరుచున్నాను ఆయన తెలిపారు

# ఆస్తి పన్ను వసూళ్ల లో ప్రతిభ కనబరిచిన రెవెన్యూ అధికారులకు అభినందన సభ..

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్, డి, ఎస్ హరికృష్ణ, చైర్మన్ షేక్ రఫానీ,



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:12చిలకలూరిపేట : స్థానిక పురపాలక సంఘకార్యాలయంలోనీ మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్ నందు 2024 బి 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీకి చెల్లించవలసిన ఆస్తి పన్ను,ఖాళీ స్థలాల పన్నుల వసూళ్ళ లో చక్కని పురోగతి సాధించిన సందర్భంగా , మున్సిపల్ కమిషనర్ పీ .శ్రీ హరిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి అర్.డి.ఎస్ హరికృష్ణ,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పన్ను వసూళ్ల లో అధిక మొత్తం , అత్యధిక శాతం వసూలు చేసినటువంటి6గురు సచివాలయాల అడ్మిన్ లకు మెమెంటో లను అర్.డి. హరి కృష్ణ,కమిషనర్ పీ. శ్రీ హరి బాబు, చైర్మెన్ షేక్ రఫానీ చేతుల మీదుగా అందజేశారు,అదే విధంగా 2024బి2025ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను వసూళ్ల లో చక్కటి ప్రణాళికతోటి 20,సంవత్సరాలుగా వసూలు కానీ మొండి బకాయిలను సైతం వసూలు చేయడంలో సఫలీకృతమైన రెవెన్యూ ఆఫీసర్ పీ.సుబ్బారావు , అర్ ఐ.లు కే గిరిబాబు, అబ్దుల్ ఖాదర్ లకు మేమెంట్ లను అర్,డి,ఎస్ హరి కృష్ణ ప్రత్యేకంగా అందజేసి రెవిన్యూ ఆఫీసర్ పి.సుబ్బారావు కు శాలవతో సత్కరించారు,అనంతరం అర్.డి. హరికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పన్ను వసూళ్లలో చక్కటి ప్రణాళిక ప్రకారం మొండి బకాయి దారులకు నోటీసులు ఇవ్వడం,పన్ను చెల్లింపుల పై పుర ప్రజలకు అవగాహన కల్పించడంలో సమిష్టిగా టీం వర్క్ చేయడం వల్ల ఎక్కడ వివాదాలకు తావు లేకుండా గతం తో పోలిస్తే అత్యధికంగా 4.5 కోట్లు అదనంగా ఆస్తి పన్ను వసూలు చేయడం సాధ్యపడిందని పేర్కొన్నారు,దీనికి మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ ఆఫీసర్, రెవిన్యూ ఇనస్పెక్టర్ లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు,అదే విధంగా పన్ను వసూళ్లలో చక్కటి ప్రతిభ చూపించిన సచివాలయ రెవిన్యూ అడ్మిన్ లు తదితర సిబ్బందికి కూడా శుభాకాంక్షలు తెలిపారు, ఏప్రిల్ నెలలో కూడా ఇదే విధంగా ప్రణాళిక తోటి పన్ను వసూళ్లలో పురోగతి సాధించాలని, సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు,ఈ వేడుకను ఉద్దేశించి రెవెన్యూ ఆఫీసర్ సుబ్బారావు మాట్లాడుతూ ముందుగా మాకు ఇక్కడ పని చేసే అవకాశం కల్పించిన మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు పెద్దలు ప్రత్తిపాటి పుల్లారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,తదుపరి ఆయన మాట్లాడుతూ బదిలీ పై వచ్చి బాధ్యతలు చేపట్టిన నాడు ఎమ్మెల్యే ఒక్కటే మాట చెప్పారు పురపాలక సంఘము అభివృద్ధికి కృషి చేయండి. పన్ను బకాయిలు వసూళ్లలో చాక చక్యంగా వ్యవహరించి, వివాదాలకు తావు లేకుండా ప్రజలకు అవగాహన కల్పించి పన్నుల కట్టే విధంగా చొరవ చూపాలని వారి సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ,కమిషనర్ శ్రీ హరిబాబు సూచనలతో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మేము అందరం కలిసి సమిష్టిగా టీం వర్క్ చేయడం,ముఖ్యంగా వేసవి కాలం,అధిక ఉష్ణోగ్రతలు ఉన్నపటికీ అర్ ఐ,లు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు , తదితర సిబ్బంది పన్నుల వసూలు కోసం కృషి చేయడం జరిగిందని దీనికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ కానివ్వండి మిగతా పెద్దలు కానివ్వండి మా విధి నిర్వహణకు పూర్తి సహకారం అందించటం వల్లనే మా ప్రయత్నం కొంతమేర సఫలీకృతం అయిందని పేర్కొన్నారు, ఈ సందర్భంగా అర్.డి. ఎస్. హరికృష్ణ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంతకాలం ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో చాలా మంది అర్.డి.లతో కలిసి పని చేయడం జరిగిందని, కొంతమంది అయితే ఆర్థిక సంవత్సర పన్ను వసూళ్ల పై బెంబేలు ఎత్తించే వాళ్ళని, అయిన కానీ పన్ను బకాయిల వసూళ్ళ లో పురోగతి ఉండేది కాదని,కానీ దానికి భిన్నంగా అర్.డి.హరికృష్ణ హడావుడి ఖందరగోళం చేయకుండా ప్రభుత్వ మార్గ దర్శకాలను, ప్రభుత్వ లక్ష్యాలను అర్థం అయ్యే విధంగా మార్గ దర్శనం చేసి విధి నిర్వహణలో మాకు అన్ని విధాలుగా స్వేచ్ఛనిచ్చి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అన్ని విధాలుగా పర్యవేక్షణ చేయడం వారి మార్గ దర్శనం లో మేము పని చేయడం,అదృష్టంగా భావిస్తున్నామన్నారు,ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ మాట్లాడుతూ సమర్థవంతమైన అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తే పలితాలు ఈ విధంగా ఉంటాయని శాసన సభ్యులు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చెప్పే మాటలు అక్షర సత్యాలు అనటానికి నేడు ఈ అభినందన కార్యక్రమం ఒక నిదర్శనం అని ఆయన అన్నారు, గడచిన నాలుగు ఏళ్లలో మున్సిపల్ చైర్మన్ గా చాలా మంది అధికారులతో కలసి పని చేయడం జరిగిందని దానికి భిన్నంగా నేడు పురపాలక సంఘము ఆర్థికంగా కొంత లోటుపాట్లు ఉ న్నప్పటికీ,ప్రజా సమస్యల పరిష్కారం కావచ్చు,అభివృధి పనులు కావచ్చు, ప్రజా సమస్యల పట్ల స్పందించే విధనం కావచ్చు, మున్సిపల్ అధికారుల పనితీరులో చాలా వ్యత్యాసం స్పష్టంగా గమనించటం జరిగిందని అన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి వేడుకలు

### - నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 12చిలకలూరిపేట:భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరియు ఇంజినీరింగ్ రంగంలో ఆయన చూపిన విశిష్టతకు భారత దేశం ఎప్పటికీ ఋణపడి ఉంటుంది అన్నారు. ఆయన ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శం కావలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లోనూ ఆయన కంటూ ఒక ప్రత్యేక స్థానం...విశాఖపట్నం ఓడరేవును సముద్రపు కోత నుంచి కాపాడారు.తిరుమల ఘాట్ రోడ్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. హైదరాబాద్‌ను వరదలు ముంచెత్తుతున్న సమయంలో నిజాం ఆహ్వానం మేరకు నగరానికి వచ్చారు. మూసీ, ఈసీ నదుల మీద ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను నిర్మించారు. ఫత్తర్‌గట్టి నిర్మాణానికి కృషి చేశారు. ఏథెన్, కొల్హాపూర్, ధార్వాడ్, బీజాపూర్ మొదలగు పట్టణాలకు మంచినీటి పథకాలను రూపొందించారు.ఆయన కట్టిన ఆనకట్టలు, భవనాలు, ఓడరేవులు, వంతెనలు, ఘాట్ రోడ్లు నేటికీ సజీవంగా ఉన్నాయి. ఆయనే భారతదేశ అత్యున్నత ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో లైసెన్సుడ్ ఇంజనీర్స్ కూడా పాల్గొని నివాళులర్పించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- చందుర్తి, కిష్టంపేట లో ధాన్యం కొనుగోలు ప్రారంభం
- మహిళా సమైక్యకు 30 లక్షలతో బస్సు మంజూరు
- సన్న బియ్యం పంపిణీ పై బీజేపీ రాజకీయం చేస్తుంది
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలోని పథకాలు ఎందుకు అమలు చేయడం లేదు

చందుర్తి ఏప్రిల్ 12(నిజం న్యూస్):రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. చందుర్తి , కిష్టంపేట గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి కింద ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. కిష్టంపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ పాల్గొని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు.. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు





ఇవ్వడం జరిగిందని తెలిపారు.. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు.. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు.

### సన్న బియ్యం పై బీజేపీ రాజకీయం చేస్తుంది...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పై బిజెపి వారు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.. కొందరు ఫ్లెక్సీలు కట్టి మేం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, బిజెప వారు పంపిణీ చేస్తే మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని. బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు...

### ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట...

ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడం కోసం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 600 కొట్లు పై చిలుకు, ఛందుర్తి మండల పరిధిలో 40 కొట్లు బ్యాంక్ లింకజ్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు.. ఆనాడు చందుర్తి మండల కేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటి మహిళా సంఘం బిల్డింగ్ నిర్మించినట్లు తెలిపారు..చందూర్తి మండల మహిళా సమైక్య కు 30 లక్షలతో బస్సు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..మహిళలు ముందుకు వస్తె రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం అన్నారు..రాజీవ్ యువ కిరణాలు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు..

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి



ఇల్లంతకుంట ఏప్రిల్ 12(నిజం చెపుతాం )రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అన్న అనిల్ కుమార్ కోరారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోవటానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రల కోసం నిరుద్యోగులు తీవ్రంగా రోజులు తరబడి ఇబ్బంది పడుతూ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికే లక్షల మంది దరఖాస్తు చేసుకోగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే నిరుద్యోగ సమస్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేని వారు ఎంత ఉన్నారుఅర్థమవుతుందన్నారు నిరుద్యోగులకు దాదాపు పది రోజులైనా గాని ధ్రువీకరణ పత్రాలు రావడంలేదని ఇదేమిటని తహసిల్దార్ కార్యాలయంలో అడిగితే సాఫ్ట్వేర్ ఇబ్బంది ఉందని సమయం పడుతుందని చెప్పడంతో దరఖాస్తు చేసుకోవాలన్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందన్నారు.కొన్ని బ్యాంకుల కి ఈ పథకం అనుసంధానం ఉన్న నేపథ్యంలో కొత్త బ్యాంక్ అకౌంట్ లు తీయడానికి సమయం పడుతుందని దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉండడంతో నిరుద్యోగులు తహసిల్దార్ కార్యాలయాల వద్ద బ్యాంకుల వద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారని తరచూ సర్వర్ డౌన్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు వరుసగా నేటి నుంచి మూడు రోజులపాటు బ్యాంకు సెలవుల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యలన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఇంకో వచ్చే వారం రోజులపాటు దరఖాస్తు తేదీని పొడిగించాలని కోరారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి





- చింతల ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎస్పీ
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 12 (నిజం చెపుతాం)సాంప్రదాయ నృత్యాలతో శోభయాత్ర నిర్వహించుకోవాలని హిందూవాహిని, బజరంగ్ దళ్ కార్యకర్తలకు సూచనలు చేసిన ఎస్పీ హనుమాన్ జయంతి సందర్భంగాశనివారం రోజు జిల్లా కేంద్రంలోని .చింతల్ హనుమాన్ దేవాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ బందోబస్తు ఏర్పాటును పరిశీలించి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ...వనపర్తి జిల్లాలో హనుమాన్ జయంతి శోభాయాత్రలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని అందుకు పోలీసు శాఖ నుండి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కచ్చితంగా వాలంటీర్స్ ఏర్పాటు చేసుకుని ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ముందుగా జిల్లా పరిధిలో ఎక్కడ శోభయాత్ర ఊరేగింపు చేస్తున్నారు పోలీస్ పర్మిషన్, (సమాచారం) తో నిర్వహించుకోవాలని అందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పెద్దలు, చిన్న పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పెద్ద సౌండ్ వచ్చే డీజే లను అనుమతించేది లేదని లౌడ్ స్పీకర్లను, బ్యాండ్, డోలు లను, సంప్రదాయ నృత్యాలు ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ పోస్టులు చేయరాదని ఎవరికి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే తప్పనిసరిగా సంబంధిత లోకల్ పోలీసులకు, డయల్100 కి సమాచారం ఇవ్వాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. సోషల్ మీడియాలో ఒక సమాచారని షేర్ చేసే ముందు జాగ్రత్తగా షేర్ చేయాలని సూచించారు. ప్రస్తుతం కొత్త టెక్నాలజీ ఉన్నందున కొంతమంది కావాలని ముఖాలను మార్చి తప్పుడు పోస్టులు సృష్టిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని అలాంటి వారిపై పూర్తిస్థాయిలో జిల్లా స్థాయిలో సోషల్ మీడియా కంప్లైంట్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి వ్యక్తుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభయాత్రలో ఎలాంటి అలజడి సృష్టించాలని చూసిన అట్టి వ్యక్తులు ఎలాంటి వారైనా చట్ట ప్రకారం పక్కా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు బాధ్యులుగా ఉత్సవ కమిటీ సభ్యులు ఉంటారని తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు పోలీస్ వారి పూర్తి సహకారం ఉంటుందని మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సాయిధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, సిసిఎస్ సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, గోపాల్పేట ఎస్సై, నరేష్, వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. వివిధ మండలాల విశ్వవిందు పరిషత్, బజరంగ్, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం ప్లాస్టిక్ ను నిషేధిద్దాం





- గోసంరక్షణ జరగాలంటే కాలుష్య నివారణ అందరి బాధ్యత.. ముఖ్యఅతిథిగా గణేష్ హెగ్డే..
- జిల్లా కమిషన్ మీడియేటర్ డి.గోపాల్ నారాయణ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 12 (నిజం చెపుతాం)నేడు కూకట్పల్లిలోని భారతభారత వికాస్ పరిషత్ హాల్లో పర్యావరణ పరిరక్షణ కేంద్ర విభాగవారు హైదరాబాదులో రాష్ట్ర సమావేశంలో ఉదయం నుంచి సాయంత్రం 5:00 వరకు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి పర్యావరణ సంరక్షణ ప్రముఖులు సుమారు 60 మంది హాజర్ అయ్యారు ఈ కార్యక్రమానికి కర్ణాటక పర్యావరణ విభాగం ప్రచారక్ మరియు జిల్లా కమిషన్ మీడియేటర్ శ్రీ గోపాల్ నారాయణ పాల్గొన్నారు పర్యావరణ మీద వారు కల్తీలు వాతావరణ కాలుష్యంపై హొటల్స్ పై ఉండే పోగొట్టాలను నివారించాలని ఇండ్లపై చెట్లను పెంచాలని ప్రతి ఇంటిలోకాలుష్య నివారణకు వాహనాల కాలుష్యాన్ని నివారించాలని ప్రతి ఒక్కరి బాధ్యతగా ప్లాస్టిక్ నివారించాలని స్వచ్ఛభారత్ మరియు ప్రతి ఒక్కరు హరిత సంపర్కం ప్రకృతి వందనం కార్యక్రమాలను పాల్గొని ప్రతి ఒక్కరు హొటల్లో కూడా ప్లాస్టిక్ గ్లాస్ లను ఫంక్షన్ హాల్లో కూడా ప్లాస్టిక్ ప్లేట్లు నివారించి స్టీల్ ప్లేట్లను వాడాలని ఆరోగ్యంగా ఉంటామని తెలియజేయడం జరిగింది నా రాష్ట్రంలో అందరమూ బృహత్తరమైన కార్యక్రమంగా భూమాతకు పర్యావరణ పరిరక్షణ కల్పించినప్పుడే కాలుష్య నివారణ జరుగుతుందని తెలియజేసారు.ప్లాస్టిక్ ఒక రాక్షసి ప్లాస్టిక్ ఒక పిశాచి ప్లాస్టిక్ ఒక దయ్యం ప్లాస్టిక్ ఒక భూతము ప్లాస్టిక్ ఒక సైతాను కాలకూట విషము.... ప్లాస్టిక్ ఒక డెవిల్ ప్లాస్టిక్ ఒక మాన్ స్టర్,ఎక్కడ చూసిన ప్లాస్టిక్ ,ఎప్పుడు చూసిన ప్లాస్టిక్ ఎన్నెన్నో రూపాలు మారుతుంది ప్లాస్టిక్. తల్లి కడుపులోని బిడ్డల్లో ప్లాస్టిక్చివరకు ఆ బొందలోన కనిపించే ప్లాస్టిక్,చాక్లెట్లు బిస్కెట్లు హార్లిక్స్ ప్లాస్టిక్ పిల్లలకు ప్లాస్టిక్ విషాన్ని తినిపిస్తముకారు,గిలక, చెండు ఆట వస్తువులన్నీ ప్లాస్టిక్ తెలవకుండా పిల్లల పెయ్ నిండా ప్లాస్టిక్,ప్లాస్టిక్ బాటిళ్లలోన ప్లాస్టిక్ కవర్లలోన నీళ్లు పాలు తినే తిండి కూరగాయ వంట సరుకు ప్లాస్టిక్ తింటుండము ప్లాస్టిక్ తాగుతుండము ఒళ్లంతా ప్లాస్టిక్ ప్రతి రక్తం బొట్టుల ప్లాస్టిక్,హొటల్లు, దుకాణాలు, కళ్యాణ మండపాలు విద్యాలయ కార్యాలయ అంగడి బజారులోన గబ్బు కంపు మురికి కాల్వ చెత్తకుప్పలో ప్లాస్టిక్ రీసైకిల్ చేసి మల్ల మల్ల వాడుకుంటాము.

## శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి






సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 12(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని కొండాపూర్ ప్రసిద్ధి చెందిన ఆలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా ఈరోజు ఆంజనేయ స్వామి వారి కి ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారి సోదరులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి అనంతరం కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజ్ వారిని శాలువాతో సన్మానించి ఆశీర్వదించడం జరిగింది అనంతరం వారు అక్కడ ఏర్పాటు చేసిన హోమ యజ్ఞ పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్న ప్రసాదాలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ ,పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 12 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవరావుపేట గ్రామంలో ఈరోజు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (సేర్ప్/ఎఫ్ పిసి నారాయణఖేడ్) ద్వారా యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పండించిన చివరి గింజల వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏళ్ల వేళల అండగా ఉంటూ రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా అందిస్తున్నాం అని మరియు పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామని రైతులకు సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడంతో సన్న వడ్లను రైతులు పండించడానికి ఆసక్తి చూపుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మాణిక్ గౌడ్ మాజీ ఎంపీటీసీ,నర్సింలు మాజీ సర్పంచ్, సాయిలు ఎస్సి సెల్ అధ్యక్షులు,అంజయ్య మాజీ ఎంపీటీసీ, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాల్గొన్నారు, మరియు సంజీవ రావు పేట్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అగ్నివీర్ ఆర్మీకి ఎంపికైన పూర్వ విద్యార్థికి కుమ్మరి శివప్రసాద్ కు శాలువతో సన్మానం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 ( నిజం చెపుతాం)పూర్వ విద్యార్థి కుమ్మరి శివప్రసాద్ అగ్ని ఆర్మీకి ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివి అగ్ని ఆర్మీకి ఎంపిక కావడం పాఠశాలకు మరియు గ్రామానికి ఎంతో గర్వకారణం ఉంటుందని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో సీఎంఓ రాజేంద్రకుమార్ మిడ్ డే మిల్స్ ఇంచార్జ యాదయ్య శెట్టి భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించడం జరిగింది.



# బిఆర్ఎస్. రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 ( నిజం చెపుతాం)ఈనెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సింగారం కూడలి దగ్గర ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ శాసన సభ్యుడు, జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షుడు యస్.రాజేందర్ రెడ్డి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసి వరంగల్ బహిరంగ సభకు తరలిలా రావాలన్నారు. ఈ నెల 27వ తేదిన జరిగే భారీ బహిరంగంగా సభకు కార్యకర్తలు నాయకులు భారీగా తరలి రావాలని బహిరంగ సభను సక్సెస్ చెయ్యాలని ఆయన కార్యకర్తలను, నాయకులను కోరారు. నారాయణ పేట నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధికంగా కార్యకర్తలు హాజరు కావాలని, పార్టీ ఆదేశాలతో అన్ని కార్యక్రమాల్లో నారాయణ పేట నియోజకవర్గ కార్యకర్తలు అద్భుతంగా కష్టపడుతున్నారని రాష్ట్ర నాయకత్వం అభినందించారని ఆయన పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన అందరూ కార్యకర్తలు వరంగల్ బహిరంగ సభకి తరలి



రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ అధ్యక్షుడు విజయ సాగర్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత వాడలో భోజనం చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 12(నిజం చెపుతాం)రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలకు సన్న బియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన నేపథ్యంలో సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలోని ఒక దళిత కుటుంబంలోని సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి లినారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి సహపంక్తి భోజనం చేశారు

◈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారి కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ రుచిగా ఉన్నాయా లేదా అని కుటుంబ సభ్యుడు కిష్టయ్య గారిని అడిగి తెలుసుకున్నారు

◈ దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపే వాళ్ళం కాదని చెప్పిన కిష్టయ్య ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు మా పేదల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కిష్టయ్య ఎమ్మెల్యే గారిని కొనియాడారు

◈ 200 యూనిట్ వరకు ఉచితంగా కరెంట్ రూపాయలు 500 కి గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయా అని సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వారి నుంచి ఆరా తీశారు

◈ కిష్టయ్య గారు నివసించే ఇంటినీ ఎమ్మెల్యే గారు పరిశీలించి కృష్ణయ్య గారి కుటుంబంలో సభ్యులు ఎక్కువగా ఉండటంతో వారి కి ఇంట్లో ఇబ్బంది కలుగుతుందని కిష్టయ్య గారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటిని ఇప్పిస్తామని ఎమ్మెల్యే గారు కిష్టయ్య కుటుంబానికి హామీ ఇవ్వడం జరిగిందిఅనంతరం కడ్పల్ గ్రామంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మనీష్ పాటిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్ , దళిత సోదరులు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పూలే జీవితం కార్మిక వర్గానికి ఆదర్శం

**- రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 ( నిజం చెపుతాం)పిడత తాడిత వర్గాల కోసం అనగారిన వర్గాల అభివృద్ధి కోసం అణచివేతకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే పోరాడిన స్ఫూర్తి కార్మిక వర్గానికి ఆదర్శనీయమని సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్,క్షేత్ర సహకుల యూనియన్ నేత బి కాశీనాథ్ అన్నారు.జిల్లా కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి మనువాద మతోన్మాద విధానాలను పల్లె వాతావరణన్ని చెడగొడుతూ కులవివక్షత అంటరానితనాన్ని మరింత పెంచిపోస్తున్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.77 ఏండ్ల స్వతంత్ర భారతంలో కార్మికుల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ దారా దత్తం చేస్తుందని అన్నారు. ఈ ప్రైవేటీకరణతో సామాజిక న్యాయం దెబ్బతింటుందని రిజర్వేషన్లు రద్దు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ధరలు అవకాశాన్ని అంటుతుంటే మళ్లీ పెట్రోల్



గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల మధ్యన కుల మతాల పేరుతో విభజన సృష్టించి రాజకీయం పబ్బం గడుపుతుందని అన్నారు.ఈ విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనే మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా నాయకులు నర్వ వెంకటేష్,బాల స్వామి, అంజి అశోక్, భీంశప్ప,నగేష్, మహేష్, డి కృష్ణయ్య, కనకప్ప శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 12(నిజం చెపుతాం)భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ ఈనెల 27 వ తేదీన వరంగల్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చలో వరంగల్ పోస్టర్ ను శనివారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ కౌన్సిలర్లు అభిషేక్ శెట్కర్,విట్టల్, మాజి ఎంపిటిసి ముజామిల్, లాయక్, గోపాల్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు మచ్చేందర్, అబ్బ పటేల్, ప్రసాద్,శేఖర్,సంజీవ్ తదితరులు ఉన్నారు.



# హనుమాన్ జయంతి సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 ( నిజం చెపుతాం) హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 58 హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించడం జరుగుతుందని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలంత ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.హనుమాన్ శోభాయాత్రకు సంబంధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. అవసరమైన చోట ప్రధాన చౌరస్తాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ నుంచి మానిటర్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధి లో సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచి, ర్యాలీ జరిగే సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని పోలిసు అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.హనుమాన్ శోభాయాత్ర జరిగే సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అని ఎస్పీ అధికారులకు సూచించారు. పోలీస్



అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన స్థలంలో విధులు నిర్వర్తిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పి తెలిపారు. హనుమాన్ జయంతి ర్యాలీ నిర్వహించే సమయంలో యువకులు సంయమానం పాటించాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మరియు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో సంబంధిత లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రాజారెడ్డి ఉద్యానవనం పదవ వార్షికోత్సవం లో ఈటల రాజేందర్ కక్కిరేణి చేతన హరీష్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 12 (నిజం చెపుతాం) హబ్సిగూడ డివిజన్ రవీంద్ర నగర్ లోని కెప్టెన్ రాజారెడ్డి ఉద్యానవనం పదవ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి , కెప్టెన్ కల్నల్,రఘుప్రసాద్ విచ్చేశారు వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన పలు ఆటల పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు అనంతరం ఉద్యానవనం అభివృద్ధికి తగిన సహా సహకార అందిస్తామని ఎంపీ గారు తెలిపారు ఉద్యానవనాన్ని చాలా చక్కగా నిర్వహిస్తున్న నిర్వాహకులు ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉద్యానవనం అధ్యక్షులు రుద్ర శేఖర్ ,ప్రధాన కార్యదర్శి అన్నెం రాఘవరెడ్డి , జైపాల్ రెడ్డి, పార్క్ కార్యవర్గ సభ్యులు బిజెపి నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, అనంతరం కెప్టెన్ వీరరాఘవ రెడ్డి సోదరి కి శాలువాతో సన్మానం చేసి జ్ఞాపకం అందజేసిన అతిధులు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగాం జిల్లా ఏప్రిల్ 12(నిజాం చెపుతా%శీ%):లింగాల ఘనపూర్ మండలం సిరిపురం గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ కార్యక్రమంలో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 12 (నిజం చెపుతాం) సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో ఈరోజు ప్రాథమిక వ్యవసాయ కేంద్రం సంఘం లీ ద్వారా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజల వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు జొన్నలకు ప్రభుత్వం మద్దతు ధర 3371 రూపాయలతో కొనుగోలు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏళ్ల వేళల అండగా ఉంటూ రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా అందిస్తున్నాం అని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు సాధ్యమయ్యేంతవరకు సన్న వడ్లను పండించేందుకు రైతులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మనీష్ పాటిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్,రమేష్ చౌహాన్, శివ రాథోడ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు, కడ్పల్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి





**- ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,**
**- అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరావాలి.**
**- మన ఇంటి పార్టీ పండుగకు స్వచ్ఛందంగా తరలివద్దాం విజయవంతం చేద్దాం.**
**- ఉద్యమ పార్టీ నాయకుడే ముఖ్యమంత్రిగా తెలంగాణను దేశానికి రోల్ మోడల్ చేసిన కెసిఆర్**
**- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్య చరణకు దిశా నిర్దేశం చేయనున్న అధినేత**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 12 (నిజం చెపుతాం) శనివారం మల్లాపూర్ వివిఎస్ఆర్ గార్డెన్ లో టిఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ అన్ని డివిజన్ల కార్యకర్తలతో నాయకులతో ఏర్పాటుచేసిన సన్నాహక సభలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 27న వరంగల్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చలో వరంగల్ బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,ఈ సభలో పార్టీ అధినేత కెసిఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యచరణకు దిశ నిర్దేశం చేస్తారని తెలిపారు. ప్రతి డివిజన్ నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భాగస్వామ్యమై సభలో పాల్గొనేలా నాయకులు కృషి చేయాలన్నారు. గతంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని చరిత్ర బి ఆర్ ఎస్ కు ఉందని 14ఏళ్లు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశానికి రోల్ మోడల్ చేశాడన్నారు సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు , ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, పెన్షన్ల పెంపు, బాలింతలకు కెసిఆర్ కిట్స్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, మన ఊరు– మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు పోషక ఆహారం బీసీ బందు, దళిత బంధుతో పాటు మత్స్యకారులకు చాపల పంపిణీ, యాదవులకు గొర్రెల పంపిణీ చేసి అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానాయకుడు కేసిఆర్ అని అన్నారు. ప్రజలంతా మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని బలమైన ఆకాంక్షతో ఉన్నారని కెసిఆర్ వల్లనే మాకు మేలు జరిగిందని చెప్పుకొస్తున్నారని అన్నారు.ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివచ్చే టిఆర్ఎస్ అభిమానులకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగే సభకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శిరీష సోమశేఖర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జన్ శేఖర్, గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు ఉద్యమకారులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రధాన కార్యదర్శులు మాజీ అనుబంధ సంఘ నేతలు, యువత, మహిళా సోదరీమణులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ



హుజూర్ నగర్ ఏప్రిల్ 12 నిజం చెపుతాం న్యూస్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారంతో 14 వ వార్డులో సీఎం సహాయనిధి నుంచి బాధితుడికి 45000/ వేల రూపాయల చెక్కును అందిస్తున వార్డ్ ఇంచార్జ్ కోలపుడి యోహాన్ హుజూర్ నగర్ పట్టణంలో పట్టణ పార్టీ ఆదేశాలతో 14 వ వార్డులో వార్డు ఇంచార్జ్ కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో బాధితుడు సురభి నాగరాజు కుటుంబానికి 45000/ వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వార్డు సభ్యుల చేతుల మీదుగా అందించడం జరిగింది వార్డు అధ్యక్షులు యోహాన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కంటే ఇప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా వస్తున్నాయని గతంలో 30% ఇస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 40% పేమెంట్ ఇస్తుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వార్డు పరిధిలో ఏ కుటుంబంలో ఎవరికి ఏది జరిగినా తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ ఇస్తే అందుబాటులో ఉంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చలువతో రాష్ట్ర ప్రజలందరికీ రేషన్ షాపుల ద్వారా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించడంతో ప్రజలందరూ సంతోషాలతో పండుగ చేసుకుంటున్నారని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి పాలాభిషేకాలు చేస్తున్నారని మాట్లాడారు ఈ కార్యక్రమంలోవార్డు కమిటీ సభ్యులు. పెద్దారపు రామకృష్ణ. దుగ్గి సైదులు. పెద్దలు నమోజు లక్ష్మాచారి. మామిడి అశోక్. కోల్లపూడి ప్రవీణ్.కోల్లపూడి కాంతయ్య. బండి నాగేశ్వరరావు. తుపాకుల శీను. ఇందిరాల రమేష్. ఇందిరాల నాగమణి. ముచ్చ బాబు. వల్లభ దాసు నరసింహ. పప్పుల నరసింహ. గొర్రె నరసింహ. కుడితొట్టి నిఖిల్. కోల్లపూడి విక్రమ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సామేలు



తుంగతుర్తి ఏప్రిల్ 12 నిజం చెపుతాం జూబ్లీహిల్స్ లోని నివాసంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ గవర్నర్ ఎస్సీ వర్గీకరణ కు ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గీకరణతో పేద ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు సాగుతారని అన్నారు.

# భజన పోటీలలో శ్రీఅన్నమయ భజనమండలి ప్రథమస్తానం



హుజూర్ నగర్ ఏప్రిల్ 12 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ నియోజక వర్గం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో అరవిందమాత 53వ వార్షికోత్సవాల సందర్భముగా నిర్వహించిన భజన పోటీలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన శ్రీ అన్నమయ్య భజన మండలి వారు ప్రథమ స్థానంలో నిలిచి బహుమతి సాధించారు. అన్నమయ భజనమండలి సభ్యులచే నిర్వహించిన సంగీత గానలహరి, భక్తి గీతాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలో స్వయంభు శ్రీ కనకదుర్గ ఆలయంలో శ్రీ అన్నమయ భజనమండలి వ్యవస్థాపక అధ్యక్షులు బాచిమంచి కొండయ్య అనంతలక్ష్మి ల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజనమండలి సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ భజనమండలి సభ్యులు వెన్నపద్మ, చారి, ఆండాలు, రంగమ్మ, వెంకటరమణ ఆలయ అర్చకులు నరసింహాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 12(నిజం చెపుతాం) నారాయణఖేడ్,నియోజకవర్గ గ్రామాల పెద్దలకు యువకులు అందరికీ పేరు పేరునా నా నమస్కారం నేడు అనగా తేదీ :13-04-2025 ఆదివారం రోజున ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్బంగా నారాయణఖేడ్ పట్టణంలో పాత భారత్ గ్యాస్ గోదాం ప్రక్కన గల పల్లవి మోడల్ స్కూల్ నందు నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ కెవిపిఎస్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది.కావున నారాయణఖేడ్ అలాగే మన ఉమ్మడి మెదక్ జిల్లా యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేద్దాం. ఆ మహనీయునికి ఘనంగా జయంతి శుభాకాంక్షలు తెలుపుదాం. నారాయణఖేడ్ బ్లడ్ డోనర్ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ చిస్తీ, హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డి.ఓం ప్రకాష్, హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్ రావు పాటిల్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు , సంతోష్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గణపతి సంప్రధించవలసిన నెంబర్లు 1.7989894520,

# నర్సింగ్ రావు పల్లి గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 12నిజం సాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామంలో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరుపుకున్నారు మరియు గ్రామ యూత్ బజరంగ్దళ్ యువకులు గ్రామంలో గల్లీ గల్లీలో హనుమాన్ యాత్ర నిర్వహించారు జై భజరంగబలి అంటూ జై హనుమాన్ అంటూ జైశ్రీరామ్ అంటూ జై చత్రపతి శివాజీ అని అంటూ ఘనంగా హిందుత్వం సమాజం గొప్పగా చెప్పుకునేటట్టు యాత్ర నిర్వహించ రూ యాత్ర ముగించుకొని హనుమాన్ మందిర్ కి వచ్చి మహా ప్రసాదం తీసుకుని భజనలు చేసి భక్తితో భగవంతుని వేడుకుని గ్రామ ప్రజలకు చల్లగా ఉంచాలని జై హనుమాన్ అంటూ జైశ్రీరామ్ అంటూ నినాదాలు పలికారు మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అజయ్ రెడ్డి గారు బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి గారు బిజెపి పార్టీ అధ్యక్షులు వంచసాయిరెడ్డి రామ్ రెడ్డి మాజీ సర్పంచ్ సుబ్బిరి సాయిలు ఉప సర్పంచ్ విట్టల్ రెడ్డి వీరు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆర్ల అభిషేక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్టేషన్లో సెల్ టవర్ నిర్మాణానికి పర్మిషన్... ఉన్నదా?



**సెల్ టవర్ నిర్మాణానికి గ్రామపంచాయతీ, గ్రామ కమిటీతో కూడిన తీర్మానం ఉన్నదా**
**సెల్ టవర్ నిర్మాణంతో రేడియేషన్ ప్రభావంతో ప్రజల ఆరోగ్య స్థితిగతుల్లో... మార్పు**
**సెల్ టవర్ నిర్మాణం తుంగతుర్తి మండల అధికారులకు తెలుసా.. పలు అనుమానాలు.**

తుంగతుర్తి ఏప్రిల్ 12 నిజం చెపుతాంఒక ప్రాంతంలో సెల్ఫోన్ టవర్ నిర్మించాలంటే తప్పనిసరిగా సామాన్యత గ్రామపంచాయతీలో తెలుపుతూ.. తక్షణమే గ్రామములో తెలియపరచి గ్రామ కమిటీని ఏర్పాటు చేసుకొని.. గ్రామ కమిటీ సలహా మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి తప్పనిసరిగా పరిమిషన్ తీసుకోవాల్సి ఉండగా.. సంబంధిత సెల్ఫోన్ టవర్ యాజమాన్యం.. ఇష్టారాజ్యంగా ప్రవర్తించి.. కనీసం అధికారులకు తెలియపరచకుండా నిర్మాణం చేపట్టడం రాజ్యాంగబద్ధం కాదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు....తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం పోలీస్ స్టేషన్ లో సెల్ టవర్ ను నిర్మిస్తున్న సందర్భంగా నిర్మాణాన్ని ఆపాలంటూ ఎంపీడీవో శేషు కుమార్ పలు కుటుంబాలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నివాసాల మధ్యలో సెల్ టవర్ ను ఏర్పాటు చేయడం వలన వైబ్రేషన్ ద్వారా ప్రజలకు ప్రాణాలకు ముప్పు ఉన్నందున ఇక్కడి నుండి సెల్ టవర్ ని తొలగించి పట్టణానికి దూరంగా నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కటకం వెంకటేశ్వర్లు, చర్లపల్లి మల్లమ్మ సాయిలు,బత్తుల జలంధర్, కటకం సూరయ్య, వద్లకొండ శ్రీనివాస్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్



హుజూర్ నగర్ ఏప్రిల్ 12 నిజం చెపుతాం న్యూస్ మిర్యాలగూడ రోడ్ లో గల పార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి అనుబంధ) అధ్యక్షులు సలిగంటి జానయ్య అధ్వర్యంలో గెట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య మాట్లాడుతూ పార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ సోదరులు హక్కులతో పాటు బాధ్యతలు కూడా గుర్తుంచుకోవాలి అని అన్నారు. నూతన అగ్రిమెంట్ యాజమాన్యంతో కుదిరిన సందర్భంగా పాత అగ్రిమెంట్ స్థానంలో కొత్త అగ్రిమెంట్ లో చేర్చాల్సిన అంశాలపై చర్చించామన్నారు. పారిశ్రామిక వృద్ధి కోరకు కార్మిక వర్గం పాటుపడాలని ఆలాగే హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి అనుబంధ పార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబుకాకిలెటి సుబ్బారావు సోమగాని బాలక్రిష్ణ.. అమరబోయిన ప్రసాద్..మోదాల సీతారాములుగుండెబోయిన శ్రీనుగడ్డం నాగరాజు..చల్ల శ్రీనుకారింగుల అంజి..మీసాల నరేషముత్యాల వీరయ్య.. గోపిగణేషతదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి





హుజూర్ నగర్ ఏప్రిల్ 12 నిజం చెపుతాం న్యూస్ దద్దనాల చెరువు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చెన్నగాని వినయ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులని ఆశీర్వదించిన కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావ్, ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్, కొల్లపూడి యోహాన్, ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు, ఆదేర్ల శ్రీనివాస్ రెడ్డి, మూడో వార్డ్ ఇంఛార్జ్ గంజి శివ, యువ నాయకులు కస్తాల దిల్, మార్క్ వీరబాబు, కిరణ్, సలిగంటి గణేష్, మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్యులు మరియు వార్డ్ ప్రజలు కార్యక్రమం ఏదైనా సరే పార్టీని నమ్ముకున్నవారికి సామాన్యులకు సైతం నిత్యం అందుబాటులో ఉండే నాయకురాలుగా పేరు పొందిన మన ఉత్తమ్ పద్మమ్మ వార్డుకు రావడంతో సంతోషం వ్యక్తం చేసిన ఒకటవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఇంఛార్జ్ అనీఫ్, షైక్ ముస్తఫా, జక్కుల సుజాత, పఠాన్ ఆశ, మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీను, ముస్లిం నాయకులు పహిల్వాన్, బురాన్ సాహెబ్, షైక్ హాజరత్, మస్తాన్ – వార్డ్ యూత్ కోల్లపూడి యోహాన్ నాయకులు షైక్ జానీ, చందా గౌతమ్ రెడ్డి, గోపి, రవి, నాగరాజు మరియు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులను ఆశీర్వదించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

గరిడేపల్లి ఏప్రిల్ 12 (నిజం చెపుతాం) శనివారం రోజు మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో ప్రజా కళాకారులు, కమ్యూనిస్టు నాయకులు, సామాజిక ఉద్యమకారుడు బాదే నరసయ్య మనుమడు అభినవ్ చైతన్య మనమరాలు సువర్చల పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కడారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బాదే నరసయ్య కీలకపాత్ర పోషించాడని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం వివిధ కళారూపాల్లో ప్రజలను చైతన్య పరచడమే లక్ష్యంగా కృషి చేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ చాంద్ మియా, సీనియర్ పాత్రికేయులు తాటికొండ లక్ష్మణ్ గుప్తా, చాగంటి వీరయ్య, కుర్ర గోపి, పెండెం సుందరయ్య, లకమల్ల ఉపేందర్, త్రిపురం లక్ష్మారెడ్డి, నరేష్,



బరిగల విజయ్ కుమార్, నీలకంతం సైదులు, షేక్ అబ్దుల్, మచ్చ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ హైవై చిల్లేపల్లి చెక్పోస్ట్ వద్ద లారీ ఢీ కొని -ధాన్యం ట్రాక్టర్ బోల్తా...





**- బారీగా నిల్చిపోయిన వాహనాలు**

నేరేడుచర్ల ఏప్రిల్,12/నిజం చెపుతాం న్యూస్ : లారీ ఢీ కొని ధాన్యం ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో ధాన్యం మొత్తం రోడ్డుపై పడి భారీగా ట్రాఫిక్ నిల్చిపోయిన సంఘటన నేరేడుచర్ల మండలం - చిల్లేపల్లి చెకోపోస్టు వద్ద శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దాచారం గ్రామానికి చెందిన రైతు పేరమల్ల సతీష్ ట్రాక్టర్లో ధాన్యం పోసుకోని చిల్లేపల్లి వద్ద మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదాల పైకి వస్తున్న సమయంలో మిర్యాలగూడ వైపు నుంచి వస్తున్న టిప్పర్ లారీ ధాన్యం ట్రాక్టర్ను ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ తొట్టి బోల్తా కొట్టడంతో ధాన్యం మొత్తం రోడ్డుపైన పడిపోవడంతో వాహనాలు భారీగా నిల్చిపోయి ట్రాఫిక్ జాం ఏర్పడింది. విషయం తెలుసుకున్న నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేయించారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ - పక్షం

**- గానుబండ ,తూర్పు గూడెం అంగన్వాడీ లలో పోషణ...పక్వాడి కార్యక్రమం**

**- పోషణ్ పక్వాడ అనగా పోషకాహారం పక్షం రోజులు అనగా రెండు వారాలు అని అర్థం**

**- అంగన్వాడి సూపర్వైజర్ మంగ పల్లె డాక్టర్ తేజ**



తుంగతుర్తి, ఏప్రిల్ 12, నిజం చెపుతాంతుంగతుర్తి ఐసిడిఎస్ పరిధిలోని గానుగుబండ మరియు తూర్పు గూడెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ మంగ మరియు పల్లె దవాఖాన డాక్టర్ తేజ లు హాజరై తదనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ అనేది ప్రతి సంవత్సరం ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించే ఒక కార్యక్రమం .ఇది పోషకాహారం గురించి అవగాహన కల్పించడానికి మరియు తల్లి ,బిడ్డల ఆరోగ్యానికి అవసరమైన పోషకాహారం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం నిర్వహించబడుతుందన్నారు.పోషన్ పక్వాడ 2025 అనేది కేవలం అవగాహన ప్రచారం మాత్రమే కాదు ఇది పోషకాహారం ఒక తల్లి ఒక బిడ్డ ఇద్దరు ఒక సమయంలో ఒక భోజనంగా మార్చే ఉద్యమం అధునాతన సాంకేతికతతో అంగన్వాడీ కార్యకర్తలను శక్తివంతం చేయడం మరియు సంఘాలను భాగస్వామ్యం చేయడం ద్వారా భారతదేశం ఆరోగ్యకరమైన బలమైన తరం దిశగా ధైర్యమైన అడుగులు వేస్తుంది అనడానికి ఈ పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బిడ్డకు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ 1000 రోజులంటే కడుపులో ఉన్నప్పటి నుండి రెండేళ్లు నిండే వరకు గడిచే దశ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. మొదటి 1000 రోజుల్లో బిడ్డ బరువు, ఎత్తు అత్యంత వేగంగా పెరుగుతాయని 80 శాతం మెదడు అభివృద్ధి ఈ 1,000 రోజుల్లోనే పూర్తవుతుందని మరియు రోగనిరోధక శక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు.. కాబట్టి గర్భిణీలుగా ఉన్నప్పటి నుండి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు అంగన్వాడీ పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు ప్రతి ఒక్క మహిళ రాగులు, సజ్జలు, కొర్రలు మొదలగు చిరు ధాన్యాలలో ఐరన్, పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరు ధాన్యాలు తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మంగ అంగన్వాడి టీచర్లు గుండగాని శోభ, బింగి జ్యోతి, పోలేపాక అంజలి ఆయాలు డి మణెమ్మ ,ఏ ముత్తమ్మ ,ఏఎన్ఎంలు టీ జయమ్మ ,కే స్వర్ణలత , ఆశా కార్యకర్తలు సిహెచ్ నాగమణి, ఎం శ్రీదేవి ,పల్లె డాక్టర్ తేజ, కిశోర బాలికలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య మృతి ప్రకృతి ప్రపంచానికి తీరని లోటు: బీపీ నాయ



బోనకల్, ఏప్రిల్ 12. నిజం చెపుతాం: 50 ఏళ్ళు సంవత్సరాలు పైగా ప్రతిరోజు ఎవరో ఒకరు విమర్శిస్తున్న కూడా అవేవీ పట్టించుకోకుండా లికోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ సంతుల్యతను పర్యావరణ పరిరక్షణకు అహర్నిశలు కృషిచేసిన యోధుడు మన వనజీవి దరిపల్లి రామయ్య లి కాలం చేయడం అత్యంత బాధాకరం. ఇది యావత్ ప్రకృతి ప్రపంచానికి తీరని లోటు. నేటి యుగంలో పర్యావరణాన్ని ప్రేమించడం కాపాడడం అతిపెద్ద బాధ్యత, ఈ విధంగా కొన్ని తరాల వారికి వనజీవి రామయ్య ఆదర్శప్రాయులు. వీరి కృషికి గాను యూనివర్సల్ గ్లోబల్ పీస్ గౌరవ డాక్టరేట్ ,భారత ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చి గౌరవించింది. ఖమ్మం బస్టాండ్ పరిధిలో ఒకరోజు ఒక యాక్సిడెంట్ అవ్వగా గాయపడ్డ ఒక పెద్దాయనను అంబులెన్స్ లో తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అప్పటివరకు ఆయన వనజీవి రామయ్య అని తెలియలేదు, యాదృచ్ఛికంగా ఆయనను మొట్టమొదటిసారిగా ఒక రోడ్డు ప్రమాదంలో కలుసుకున్నానని ఆ వెంటనే ఖమ్మం సూపరిండెడ్ ఆఫీసర్ కు తెలియజేసి మెరుగైన వైద్య చికిత్స ఇవ్వాలని కోరానని, వారి కుటుంబ సభ్యులు వచ్చే వరకు అక్కడే ఉండి ఆరోజు ఆయనతో హాస్పటల్లో గడపడం మరపురాని గుర్తులని లిబీపీ నాయక్ లి మనజీవి రామయ్య తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అధికార ప్రభుత్వ లాంఛనాలతో వనజీవి రామయ్య అంత్యక్రియలు జరగాలని వనజీవి రామయ్య పేరిట ఖమ్మం నగరంలో అతిపెద్ద గ్రీన్ ల్యాండ్ నేషనల్ పార్క్ ను ఏర్పాటు చేయాలని కోరారు.
-వనజీవి రామయ్య జన్మదినాన్ని తెలంగాణ గ్రీన్ డే గా ప్రకటించాలని సూచించారు.
వనజీవి రామయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని అందించాలని కోరారు.
ప్రతి ఏటా విద్యార్థులచే, యువకుల చేత కోటి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆపరేషన్ వనజీవి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్సీ కవిత అనిచిత వ్యాఖ్యలు సరికాదు

**- హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్సరికొప్పుల నాగేశ్వరరావు.**



నేరేడుచర్ల ఏప్రిల్, 12(నిజం చెపుతాం న్యూస్):ఇటీవల ఒక మీడియా ఛానల్ కి ఇంటర్వ్యూ ఇస్తూ ఎమ్మెల్సీ కవిత పవన్ కళ్యాణ్ ని సీరియస్ పొలిటిషన్ కాదని అన్ఫార్చునేట్ గా డిప్యూటీ సీఎం అయ్యారని అన్నారు, ఈ వ్యాఖ్యలపై జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు మండిపడుతున్నారు. జనసేన పార్టీ .స్థాపించి పది సంవత్సరాలుగా కష్టపడుతూ ఇటీవల కాలంలో జరిగిన ఎన్నికలలో 100% విజయాన్ని అందుకొని, ఈ కూటమి ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి రోడ్ల నిర్మాణాలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ మూలకి వెళ్ళిన ప్రజలనీరాజనాలను అందుకుంటున్న వ్యక్తిని ఎమ్మెల్సీ కవిత ఇలాంటి వాఖ్యలు చేయడం హాస్యాస్పదం గా ఉంది, లిక్కర్ స్కామ్ లు, స్కీం లలో,ఉంటూ జైలుకు వెళ్లే సీరియస్ పాలిటిక్స్ అయితే పవన్ కళ్యాణ్ చేయరు, తెలంగాణ జనసైనికులు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు మనసుల్లో చెడును మూట కట్టుకున్నారు మీరు ఇప్పటికైనా ఈవాక్యాలుఉపసంహరించుకోవాలని తెలంగాణ జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో సరికొప్పుల నాగేశ్వరరావు,. కొమ్మరాజు శ్రీను. దాసరి వాసు నాయుడు. వెంకట్ . సాయి చరణ్. మచ్చ పవన్ కళ్యాణ్. రాకేష్ నాయుడు. అంజి. వెంకన్న. బాలు జన సైనికులు పాల్గొన్నారు ▯.

# నూతన బస్ సెల్టర్ ను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం రామచంద్రపురం గ్రామం మెయిన్ రోడ్డు పక్కన 10 లక్షల ఖర్చుతో ఐ టి సి, సిఎస్ఆర్ నిధులు తో నూతనంగా నిర్మించిన బస్ సెల్టర్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం బస్ సెల్టర్ ప్రాంగణంలో మొక్కను నాటి ప్రతి ఒక్కరు ఆరోగ్యాంగా ఉండాలంటే ప్రతి ఇంట్లో ఒక మొక్కని నాటాలని ఏ ఊరు ఐతే మొక్కలతో పచ్చగా ప్రసిద్ధి చెందుతుందో ఆ గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో అశ్వాపురం ఎమ్మార్వో స్వర్ణ ఐ టి సి మేనేజర్ జంగల్ రావు అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# .హిందువుల ఓట్లను ఆకర్షించేందుకే వక్స్ చట్టం




**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు.**

నేరేడుచర్ల, ఏప్రిల్ 12/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల సిపిఐ నాయకులు మాట్లాడుతూ దేశంలో ఉన్న మెజార్టీ మతస్తులైన హిందువుల ఓటర్లను ఆకర్షించేందుకే కేంద్ర ప్రభుత్వం వక్స్ చట్టం తీసుకవచ్చిందని సీపీఐ జిల్లా కార్యవర్గ -సభ్యుడు ధూళిపాళ దనుంజయనాయుడు అన్నారు. శనివారం సీపీఐ పార్టీ ఆద్వర్యంలో వక్స్ చట్టానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజాన్ని బీటు వార్చేందుకే ఎన్డేఏ ప్రభత్వం కంకణం కట్టుకొని వక్స్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. మైనార్టీ వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉన్న వక్స్ చట్టాని సీపీఐ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం తాండవిస్తుంటే ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలాంటి చీఫ్ ట్రిక్స్ ప్లే చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలంతా గమనిస్తున్నారని రానున్న కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కూలీ సంఘం జిల్లా -సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు బరత్, ఏఐవెస్ఎఫ్ జిలాల నాయకులు కొమర్రాజు వెంకట్, వ్యవసాయ కార్యదర్శి సంఘం నాయకులు శ్రీలం రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు నాగభద్రం, లాల్సాబ్, వీరబాబు తదితరులు ఉన్నారు.

# నూతన అంగన్వాడి కేంద్రం ప్రారంభోత్సవం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం లో 15 లక్షల ఖర్చుతో ఐటిసి సిఎస్ఆర్ నిధులు తో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం అంగన్వాడి పరిసర ప్రాంతంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి స్టాప్ నర్సులతో మాట్లాడి పలు సమస్యను అడిగి తెలుసుకున్నారు ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఐ టి సి మేనేజర్ జంగల్ రావు బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణా రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో జరిగే బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు

**- సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి.**

భద్రాచలం ఏప్రిల్ 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: నెల 13వ తేదీన ఖమ్మంలో నిర్వహించే బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుంచి 12 మంది క్రీడాకారులు, 1 క్రీడాకారిణి ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఎంపికైన వారిలో మహంతి వెంకటకృష్ణాజి, గాలి రామ్మోహన్ రావు, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, ఎస్.కె అబ్దుల్ ఫరూక్ , గుగులోతు శోభన్ నాయక్ , డివి శంకర్రావు కోమండ్ల వేణు , సరియం భరత్ కుమార్, వి కాశి కుమార్, కృష్ణమూర్తి, మామిడి భూమిక, ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు గతంలో కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా సత్తా చాటినట్లు జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు.



# అక్రమ ఇసుక తోలకాలకు పాల్పడితే ఎంతటి వారైన చర్యలు తప్పవు

**- ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కల్పించే విదంగా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించిన.. సమయంలో వాహనాల ద్వారా ఇబ్బందులు కల్పించిన చర్యలు తప్పవని ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాత్రి సమయంలో అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుకను పెద్దవాగు నుంచి తోలకాలు తోలుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని. అక్రమంగా ఇసుక తోలకాలకు పాల్పడితే ట్రాక్టర్లతో పాటు, డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు తప్పదని హెచ్చరించారు. రాత్రి సమయంలో కొందరు ట్రాక్టర్ యజమానులు మైనర్ పిల్లలకు మద్యం తాపించి అక్రమంగా ఇసుక తోలకాలు తోలిస్తున్నట్లు సమాచారం వస్తుంది.. అటువంటి వాటిని వహించేది లేదని తెలిపారు. రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తోలకాలు తోలితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు..

# వర్గ పోరాటాలు కొనసాగించడమే కుంజా బొజ్జి కి మనమిచ్చే నివాళి...

భద్రాచలం ఏప్రిల్ 12 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏజెన్సీ ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ కుంజా బొజ్జి ఆదర్శనీయుడని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు అన్నారు. కామ్రేడ్ కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట (ఎమ్మెల్యే కాలనీలో ) పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ కుంజ బొజ్జి భద్రాచలం నియోజకవర్గం లో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా తన బాధ్యతలను నీతి,నిజాయితీలతో ఆదర్శవంతంగా నిర్వహించారని కొనియాడారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. సిపిఎం అధికారంలో లేకున్నా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించిందని నియోజకవర్గ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేసిందని అన్నారు. ఏజెన్సీ సమస్యల పైన కామ్రేడ్ కుంజా బొజ్జి అసెంబ్లీలోను, బయట పోరాటాలలోను తనదైన శైలిలో ప్రస్తావించే వారని అన్నారు. వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెరగాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కావాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని పార్టీ నిర్వహించే వర్గ పోరాటాలలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. కామ్రేడ్ కుంజా బొజ్జి కార్యకర్తల పట్ల ఎంతో ప్రేమతో మెలిగే వారని అన్నారు. నిరంతర అధ్యయనశీలి కామ్రేడ్ కుంజ బొజ్జి అని అన్నారు. పత్రికలు సాహిత్యం ను చదవాల్సిన ప్రాధాన్యత గురించి నొక్కి చెప్పేవారని అన్నారు. నేడు దేశంలో కులం మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసి రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారని, వారి భావజాలానికి వ్యతిరేకంగా సాంస్కృతి రంగంలో మన కృషి పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజల సమస్యలను గాలికి



వదిలేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలపై అధ్యయనం చేయడం ద్వారా వాటి పరిష్కారం కోసం పోరాటాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ కుంజ బొజ్జి,స్ఫూర్తితో నిరంతరం వర్గ పోరాటాలు కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని ఆయన స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించాలని పిలుపునిచ్చారు.. ముందుగా కామ్రేడ్ కుంజా బుజ్జి, స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించగా బొజ్జి,చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పూలమాల వేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు పూలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా పార్టీ సీనియర్ నాయకులు జీవన్ శంకర్రావు, బిబిజి తిలక్, ఎం.వి.ప్రసాదరావు,కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్,డి సీతాలక్ష్మి,పట్టణ కమిటీ సభ్యులు కోరాద శ్రీనివాస్, డి రాఘవయ్య, ఉస్తేలాజ్యోతి, కుంజాశ్రీనివాస్,సంఽద భూపేంద్ర, డి కనక శ్రీ,చొక్కా మాధవరావు, చాట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# 14 ఏప్రిల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి విజయవంతం చేయాలి...

**- మాల మహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్.**

భద్రాచలం ఏప్రిల్ 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు శనివారం జరిగిన మాల మహానాడు మండల కమిటీ సమావేశం. ఈ సమావేశానికి మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ 14 ఏప్రిల్ 2025న సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో అంబేద్కర్ జయంతి వేడుకన్ను ఘనంగా నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులందరికీ పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశానికి అందించారు. పాలించే నాయకులు రాజ్యాంగాన్ని తీసివేసే కుట్ర జరుగుతుందని ఇలాంటి కుట్రలను అన్ని వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు.ఏప్రిల్ 14 తారీకు దళితుల కి



పండగని దళితులను అందరూ ఐక్యంగా ఉండి ఘనమైన నివాళు లర్పించా లని ఈ కార్యక్రమాల నుంచి దాసరి శేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో శనిగిరి చిట్టిబాబు చిన్నగా అర్జున్ దేవరాజు రమేష్ కుమార్ పాపయ్య శ్రీను తాళ్ల రాజు వెంకట్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం 17వ వార్డులో గావ్ చలో %-% బస్తీ చలో కార్యక్రమం విజయవంతం

భద్రాచలం ఏప్రిల్ 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం 17వ వార్డులో నిర్వహించిన "గావ్ చలోబస్తీ చలో" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రజలను కలుసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా, రేషన్ షాపు వద్ద గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన పథకానికి సంబంధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోతో కూడిన బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది.రేషన్ షాపులో ఈ బోర్డు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన "బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, రేషన్ షాపు వారిని హెచ్చరించారు తక్షణమే బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కుంజా ధర్మా, మాట్లాడుతూ,"కేంద్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన ద్వారా నెలకు 5 కేజీల ఉచిత బియ్యాన్ని సరఫరా చేస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి, దేశవ్యాప్తంగా 85 కోట్ల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోంది. కేంద్రం ఒక్కో కేజీకి రూ. 40 ఖర్చు చేస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కేజీ సన్న బియ్యం మాత్రమే ఇస్తూ, మేమే ఇస్తున్నామని ప్రచారం చేస్తోంది. రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి ఫోటోను కూడా పెట్టకుండా, రాష్ట్ర



ముఖ్యమంత్రి ఫోటోను పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారు, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జి సీనియర్ నాయకులు మునిసెట్టి రామ్ మోహన్ రావు, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకులు మునిసెట్టి నిఖిల్, అన్నం హరీష్, అన్నం సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.రేషన్ అందుకుంటున్న లబ్ధిదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్ష్మీపురం గోవిందపురం గార్లపాడు. గ్రామాల్లో జై బాపు..., జై భీమ్ ... జై సంవిధాన్ కార్యక్రమం

**- రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న బిజెపి కుతంత్రాలను తిప్పి కొట్టాలి**
**- ప్రభుత్వ పథకాల అమలుపై ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్న నాయకులు**
**- దేశ సమగ్రతను కాపాడటం కాంగ్రెస్ తోనే సాధ్యం**

బోనకల్,ఏప్రిల్ 12. నిజం చెపుతాం%ఊ%:రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు నాయకులు అన్నారు.శనివారం మండల పరిధిలోని లక్ష్మీపురం గోవిందపురం గార్లపాడు గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ముందుగా పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబులుఅంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,నివాళులర్పించి పాదయాత్ర ప్రారంభించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ%ో% మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. అనంతరం పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మాట్లాడుతూ అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ చిర్రా ఆదిలక్ష్మి,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు




బంధం ప్రమీల,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు,గాంధీ పదం నియోజకవర్గ కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు పిల్లల మర్రి నాగేశ్వరరావు,సురభి వెంకన్న,శాస్త్రి, బోయినపల్లి మురళి,మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మతోట జనప్రియ కుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ నన్నక నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు రామారావు, యూత్ నాయకులు గౌతమ్, రమేష్, మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ, గోవిందాపురం మాజీ సర్పంచ్ ఉమ్మినేని, ఉమ్మినేని రమేష్, గార్లపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ దారెల్లి వెంకట నరసమ్మ సుందర్రావు, బాబు ఆయా గ్రామ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆదివాసీలను బెదిరిద్దామనుకుంటే ఖబడ్దార్

**- పూనెం ప్రదీప్ కుమార్.**

భద్రాచలం ఏప్రిల్ 12 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అన్నదమ్ముల నివసిస్తున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కొంతమంది గిరిజనేతర వ్యక్తులు, మైదాన ప్రాంత గిరిజన ప్రజలతో కలిసి గొడవలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అటువంటి గిరిజనేతర వ్యక్తులకు తగు విధంగా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,మానవత వాది పూనెం ప్రదీప్ కుమార్ హెచ్చరించారు. ఆదివాసి బిడ్డలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుతూ ఉంటే ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణ పెత్తందారులు తమ ఇష్టానుసారంగా మైదాన ప్రాంత గిరిజన ప్రజలను రెచ్చగొడుతూ వారిని దాడులకు ప్రోత్సహిస్తూ ఉండటం సబబు కాదని, అటువంటి వారిపట్ల ఆదివాసి సమాజం జాగ్రత్తగా మెసులుకొని వారికి తగు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణంలో ప్రతి పనిలో గిరిజనేతర వ్యక్తులు పెత్తందారులుగా మారి ఆదివాసి ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారని అటువంటి వారిపై చట్టపరంగా పోరాడేందుకు సిద్ధం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఆఫీసు విషయంలో కొంతమంది గిరిజనేతర వ్యక్తులు కుట్రపూరితమైన పన్నాగం పన్నుతూ, ఆదివాసీలపై దాడులు చేసేందుకు పథకాలు రచిస్తున్నారని అటువంటి వారిని గమనిస్తున్నామని, ఆదివాసి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరితే వీరి భ్రతుకులు ఏమైతాయో ఆలోచించుకోవాలని ఆయన అన్నారు. చట్ట విరుద్ధంగా కొంతమంది గిరిజనేతర వ్యక్తులు వందలాది బహుళ అంతస్తుల



నిర్మాణాలు నిర్మిస్తూ ప్రజల ప్రాణాలు తీసుకుంటున్న మిన్నకుండా ఉండి చూస్తున్నందుకా ఆదివాసీ సమాజంపై దాడులు చేసేదని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నాయకులు కార్యకర్తలతో కార్యాచరణ రూపొందించి అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవనం సాగించే ఆదివాసి గిరిజనేతర ప్రజల పట్ల చిచ్చు పెడుతున్న కొంతమంది గిరిజనేతర వ్యక్తులపై పోరాటం సాగించేందుకు కార్యచరణ రూపొందిస్తామని, చట్ట విరుద్ధంగా నిర్మించిన ప్రతి అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అగ్రవర్ణ పెత్తనం చెలాయిస్తూ అహంకారపూరితంగా ప్రవర్తించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోలీస్ అక్క ప్రోగ్రాం లో బాగంగా కేజీబీవీ లో పోలీస్ అక్క నిద్ర:

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 12 (నిజం చెపుతాం)కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ లేదా కెజిబివి అనేది భారతదేశంలోని బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న బాలికల మాధ్యమిక పాఠశాల.గ్రామీణ ప్రాంతాల్లో, అణగారిన వర్గాల్లో లింగ అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఈ లింగ అసమానతలను ఎలా చేస్తే మనం సాధ్య మైనంత వరకు ఆ పాఠశాల లోని విద్యార్థుల సమస్యలను నివారించ గలుగుతాము అని ఒక సంకల్ప ఆలోచన ఒరవడితో, కేవలం ఒక మహిళ ఉంటేనే ఆడపిల్లల సమస్య లను దగ్గరుండి అర్థం చేసుకుంటారనే ఉద్దేశం తో రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా జిల్లా లోని 18 పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్ లను పర్య వేక్షణ అధికారులుగా నియమించి ఒక్కో పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ దత్తత తీసుకోవటం జరిగింది ఇందులో భాగంగా నిన్న టి నుండి మహిళా సిబ్బంది స్కూల్ లో విద్యా ర్థిని లతో కలిసి ఉండి మరియు రాత్రి వారితో బస చేయటం జరిగింది. వారి తో ఉంటేనే వారి సాధక బాధలు తెలుస్తాయని మరియు వారిని మానసికంగా ఉ త్తేజపరవచ్చని అక్కడే బస చేయటం జరిగింది. రాత్రి వారి తో స్నేహపూర్వకంగా ఉంటూ వారికి జరుగుతున్న వార్షిక పరీక్షల గురించి, పరీక్షలు ఎలా రాయాలి , ఎలా ప్రిపేర్ కావాలి అనేది చెప్పటం జరిగింది. ఉదయమే మానసిక ఉల్లాసం కోసం, శారీరకంగా ఉత్తేజం కోసం యోగా కూడా చూపించటం జరిగింది. రాత్రి అక్కడే నిద్రించి దగ్గరుండి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని వారితో కలిసి మెలిసి ఉండటం తో వారు చాలా సంతోషించారు



# తూనికకు కోసం చిట్టడవిలోకి వెళ్లి తప్పి పోయిన వారిని శ్రమించి రక్షించిన ఎస్పీ జానకి షర్మిల స్వయంగా పాల్గొన్న టీం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 12 (నిజం చెపుతాంనిర్మల్ జిల్లా మామడ మండలం కప్పనపల్లి గ్రామానికి చెన్దిన నలుగురు మహిళలురాజుల రాధ భర్త సంతోష్, 35 సంవత్సరాలు నాయక్పోడ్
కంబాల లింగవ్వ భర్త అర్జున్, 36 సంవత్సరాలు నాయక్పోడ్ క్యాస్ట్
గట్లమీది లక్ష్మి భర్త చిన్నయ్య, 40 సంవత్సరాలు నాయక్పోడ్
బత్తుల సరోజా భర్త మల్లయ్య, 40 సంవత్సరాలు నేతకాని
వీరి గ్రామ సరిహద్దులో గల దట్టమైన అటవీ ప్రాంతం లో కి నిన్న సాయంత్రం 4 గంటలకు తునికి ఆకులు తెంపడానికి వెళ్లి దారి తప్పి అటవిలో తప్పిపోయినారు అన్న విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల స్వయంగా ఏఎస్పీ రాజేష్ మీనా యుక్తంగా మూడు స్పెషల్ పార్టీ బృందాలతో అటవీ ప్రాంతం లో గాలింపు చర్యలు చేపట్టగా పోలీస్ అధునాతన సాంకేతికత తో డ్రోన్ కెమెరా సహాయంతో నలుగురు మహిళలను భీమన్న గుట్టపై గుర్తించి వారిని సురక్షితంగా గ్రామానికి తీసుకొని రాగా గ్రామస్తులందరూ ఎస్పీ ని మరియు పోలీస్ బృందాన్ని పూలతో అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ ఎదురైనా పోలీస్ అక్క లా మీకు రక్షణ గా ఉంటామని, గ్రామ ప్రజలు



అటవీ ప్రాంతాలకు వెళ్లు వారికి తగు జాగ్రత్తలు చెప్పడం జరిగింది. ఇట్టి ఆపరేషన్ లో పాల్గొన్న రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ఆర్ ఐ లు శేఖర్, రమేష్ , ఎస్ఐ లు, ఆర్.ఏసీ లను అభినందించారు. టీం లో పాల్గొని ఉదయం నుండి వెతికి పట్టుకున్న స్పెషల్ పార్టీ, ఆల్ ఉమెన్ స్పెషల్ పార్టీ శివాంగి బృందాలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

# మల్లన్న కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 12 (నిజం చెబుతాం)
లోకేశ్వరం మండలం లోని మన్మథ్ గ్రామంలో శనివారం మల్లన్న కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొన్నారు.. ఆలయం లో పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే ను స్వాగతించి, శాలువాతో సత్కరించారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయానికి రహదారి కోసం సి. సి. రోడ్ల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేస్తానన్నారు.. ఆలయ భూముల రక్షణకు కంచె ఏర్పాటు కోసం 10లక్షల రూపాయల నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు.. కార్యక్రమం లో భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, భైంసా మండల మాజీ జడ్పీటీసీ పండిత్ రావ్ పటేల్, లోకేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు సాయన్న, రాజుర ఎంపీటీసీ పోతన్న , దాసరి ప్రవీణ్, పృథ్వీ



,లింగన్న , రాజారాం ,నారాయణ, శంకర్ గౌడ్, సంఘ సభ్యులు,నాయకులు తదితరులు ఉన్నారు..

# వైభవం గా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

– జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన కోసాయి పంచముఖి రీట్ హనుమాన్ ఆలయాన్ని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

తలమడుగు ఏప్రిల్ 12(నిజం చెపుతాం ): తలమడుగు మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో హన్మాన్ జన్మోత్సవాన్ని కన్నుల పండగ గా నిర్వహించారు. కోసాయి గ్రామం లో గల రీట్ హనుమాన్ మరియు సుంకిడి గ్రామ సమీపంలో నీ తిరుమల స్టోన్ క్రషర్ లో గల హనుమాన్ ఆలయం లో నీ హన్మాన్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు.ముందుగా ఆదిలాబాద్ జిల్లా లోనే ప్రఖ్యాతి గాంచిన కోసాయి గ్రామం లోని హన్మాన్ ఆలయ జయంతి వేడుకలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అక్కడ జరుగుతున్న కబ్బడి పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలోనే ప్రఖ్యాతిగాంచిన హనుమాన్ ఆలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఇక్కడ కోరుకున్నవి కచ్చితంగా జరుగుతాయని గతంలో తాను కోరుకుంటున్నట్లుగా జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు తోట వెంకటేష్ పిడుగు అభిరామ్ రెడ్డి కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.తలమడుగు మండల కేంద్రం లోని హనుమాన్ ఆలయం లో వైభవం గా




హన్మాన్ జన్మోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఉదయం నుండే భక్తులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అనంతరం గ్రామస్తులు భక్తులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం హన్మాన్ శోభయాత్ర నీ కన్నుల పండగ గా జరిపారు జై హనుమాన్ జై శ్రీరామ్ అంటూ భక్తజనం పులకించింది డప్పు చప్పులతో ఊరులోని ప్రధాన విధుల గుండా శోభయాత్ర నిర్వహించగా మహిళలు భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని శోభయాత్ర నీ విజయవంతం చేశారా

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

మాడ్గుల ఏప్రిల్ 12( నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన పులికంటి కిష్టమ్మ అనారోగ్యంతో బాధపడుతు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డి,టిపిసిసి కార్యదర్శి సూదిని రామిరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల సహకారంతో మంజూరైన 36వేల రూపాయల చెక్కును రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ శనివారం మాడ్గుల మండల కేంద్రంలో బాధితురాలు కిష్టమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి నాయకులు హుస్సేన్, గ్రామస్తులు పులికంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

బట్టు కిషన్ రెడ్డి...
మాడ్గుల ఏప్రిల్ 12 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం కలిసి శాలువాతో సత్కరించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మాడ్గుల మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు ఆయన చెప్పారు.అదేవిధంగా ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో తనకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు ఆయన చెప్పారు.



# మృతురాలికి నివాళి

– కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కళ్ళు తిరుపతిరెడ్డి..
మాడ్గుల ఏప్రిల్ 12 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల రాములమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కళ్ళు తిరుపతిరెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వ్యక్తిగతంగా కళ్ళు తిరుపతిరెడ్డి 5వేల రూపాయలు,చికెన్ ఇబ్రహీం 1000 రూపాయలు,మహమ్మద్ ఇబ్రహీం తండ్రి బిక్కన్ 5 వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు కళ్ళు తిరుపతిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య, శ్రీరాములు,
బిక్కయ్య,ఏర్పుల పుల్లయ్య,పోలేపల్లి మహేష్, గార్లపాటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# భీమ్ దీక్ష ముగింపు సభను జయప్రదం చేయండి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి..

మాడ్గుల ఏప్రిల్ 12 (నిజం చెపుతాం): తలకొండపల్లి మండల కేంద్రంలో నేడు నిర్వహించే భీమ దీక్ష ముగింపు సభకు మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని మాడ్గుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏమి రెడ్డి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తలకొండపల్లి మండల కేంద్రంలో ఎక్స్ రోడ్ లో స్వేరోస్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే భీమ్ దీక్ష సభకు ముందు స్వేరోస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ అనంతరం భారీ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సభకు మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు పార్టీలకతీతంగా పాల్గొని జయప్రద చేయాలని ఆయన కోరారు.



# చలో హుస్సేన్ సాగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద

## - వాక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు మైనార్టీలను అనిచివేసే కుట్ర,మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఏఐపీసీ మెంబర్ అఫ్ తెలంగాణ

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పేట్ శనివారం ఏప్రిల్12( నిజం చెపుతాం న్యూస్ )హాఫిజ్ పెట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మహమ్మద్ గౌస్ ఉద్దీన్ మాట్లాడుతూ ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికి వక్ఫ్ సవరణ బిల్లు ఇది మైనారిటీలను అణచివేసే కుట్ర రాజ్యాంగ వ్యతిరేక బిల్లు దీనిని ముస్లింలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు రేపు అనగా ఏప్రిల్ 13 చలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలపడం జరుగుతుంది కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని మా యొక్క విన్నపం దేశవ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీయటమే మోడీ ప్రభుత్వం అజెండ పార్లమెంటు ముందుకు సవరణ బిల్లు రావడం అంటే చాలా సిగ్గుచేటు మన దేశ చరిత్రలో ఒక మాయని మచ్చ ఈ బిల్లు ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప మరొకటి కాదు వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగం జరుగుతుంది దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం
వక్ఫ్ అనేది ఇస్లామియా సంప్రదాయంలో ఒక ముఖ్యమైన భాగం ఇందులో కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం రాజకీయం చేయడం మేము సహించం ఒక వ్యక్తి తన ఆస్తిని శాశ్వతంగా మతపరమైన ధార్మిక లేదా సామాజిక ప్రయోజనాల కోసం అంకితం చేస్తాడు ఆ ఆస్తులు సాధారణంగా ముస్లింలు మసీదులు,మదర్సాలు,స్మశాన వాటిక లకు, లేదా ఇతర సంక్షేమ కార్యక్రమాల కోసం ఉపయోగించుకుంటారు భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల చరిత్ర 12వ శతాబ్దం నుండి వుంది ముస్లిం చక్రవర్తులు నవాబులు మరియు ఇతర ముస్లిం పాలకులు తమ ఆస్తులను వక్ఫ్ కు అంకితం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి ఈ ఆస్తులు భూములు భవనాలు మరియు ఇతర స్థిరాస్తుల రూపంలో ఉన్నాయి భారత స్వాతంత్ర్యం తర్వాత 1954 లో వక్ఫ్ చట్టం ఆమోదించబడింది దీని ద్వారా రాష్ట్ర వక్ఫ్ బోర్డులు మరియు కేంద్ర వక్ఫ్ కౌన్సిలర్లు ఏర్పాటు చేయబడ్డాయి అని అన్నారు వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజంలో ధార్మిక మరియు సామాజిక ఉద్దేశాల కోసం దానం చేయబడినవి




ఇస్లామియా చట్టం ( షరియా ) ప్రకారం ఒకసారి ఆస్తి వక్ఫ్ గా ప్రకటించబడితే అది శాశ్వతంగా ఆ ఉద్దేశానికి అంకితం అవుతుంది అలాంటి వక్ఫ్ ఆస్తులపై కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం సవరణలు చేయడం ముస్లిం సమాజం ముమ్మాటికి ఒప్పుకోదు మేము పూర్తిగా దీనిని వ్యతిరేకిస్తున్నాము వక్ఫ్ సవరణ బిల్లును బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 20 కోట్ల మంది ముస్లింలు ఆందోళనలు చేస్తున్న వారి ఆవేదనను పరిగణలోనికి తీసుకోకపోవడం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం నియంతృత్వ విధానానికి నిదర్శనంవక్ఫ్ ఆస్తుల పర్యవేక్షణ కలెక్టర్లకు అప్పగించడం,వక్ఫ్ బోర్డులో అన్యమత సభ్యులను నియమించడం వక్ఫ్ 12 ఏళ్లుగా ఎవరి అధీనంలో ఉంటే వారివే అనడం, దాదాపు కొన్ని వందల ఏళ్ల క్రితం నాటి ఆస్తులకు ఇప్పుడు డాక్యుమెంట్లు అడగడం, వక్ఫ్ బోర్డుకి భూములు వితరణ చేయాలంటే ఐదేళ్లు ఇస్లాం ధర్మాన్ని ఆచరించాలని నిబంధన పెట్టడం అంటే ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వ్యతిరేక చర్యలే మైనార్టీల ప్రయోజనాలకు దెబ్బతీసే బిల్లుకు మద్దతు పలకడం దారుణం వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని హామీలు ఇచ్చి మరోపక్క పార్లమెంట్లో సవరణ బిల్లుకు మద్దతు పలకడం ముస్లింలకు చేసిన పచ్చి మోసం ఇలాంటి వారిని ముస్లిం సమాజం ఎప్పటికీ క్షమించదు మేము కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు ఈ క్రమంలో షేక్ చాంద్ పాషా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ మసూద్, మహమ్మద్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ ఆలయంలో పూజలు: ఎంపీ అనిల్ కుమార్ యాదవ్...





గండిపేట్, ఏప్రిల్ 12 (నిజం చెపుతాం): ప్రజలందరూ పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. హనుమాన్ జయంతోత్సవం పురస్కరించుకుని షేక్పేట్ లోని హనుమాన్ టెంపుల్ లో డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు జ్యోతి రాజు రమేష్ నర్సింగ్ సోనీ లడ్డు యూత్ అధ్యక్షుడు రఘు బాలు వికాస్ తదితరులు పాల్గొన్నారు.కార్వాన్ లో... హనుమాన్ జయంతోత్సవం పురస్కరించుకొని కార్వాన్ లోని కాంగ్రెస్ నాయకుడు కూరాకుల కృష్ణ ఆధ్వర్యంలో హనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాణిక్ పహిల్వాన్, సాయి పహిల్వాన్, సోను పహిల్వాన్, లక్కన్ సింగ్, గోవింద్, అశోక్, గణేష్, హనుమంత్, విజయ్, రాహుల్ సింగ్, మనోజ్, చోటు, సాయి తదితరులు పాల్గొన్నారు.